# “ అడ్వాన్స్ పార్టీ, అడ్వాన్స్ స్టేజ్, అడ్వాన్స్ జన్మ ”

## భారతదేశము యొక్క మహిమ
## మహోన్నతమైనది

## ఇక్కడే శివపరమాత్ముడు వచ్చారు

కృతి

(సంకలనం )

స్పార్క్ (SpARC)

# " అడ్వాన్స్ పార్టీ, అడ్వాన్స్ స్థితి, అడ్వాన్స్ జన్మ "

## " 1వ భాగము "

బాబా మురళీలలో చాలాసార్లు అడ్వాన్స్ పార్టీ, అడ్వాన్స్ స్థితి, అడ్వాన్స్ జన్మ అనే మూడు పదాలను వాడుతూ ఉంటారు. ఈ విషయాల పై చాలామంది గమనమివ్వరు. కనుక మనలో చాలామందికి తెలియవు. అడ్వాన్స్ పార్టీ అనగా అందుకు ఉదాహరణ - మమ్మా మరియు ప్రకాశ్‌మణి దాదీ. దాదీ ఆత్మ పాత శరీరాన్ని వదిలి కొత్త శరీరాన్ని తీసుకున్నది. దాదీ శరీరము వదిలినప్పుడు గుల్జార్ దాదీ ద్వారా వచ్చిన సందేశాలలో దాదీ ఆత్మ ఒక బాలుని జన్మ తీసుకున్నదని మనకు తెలుసు. దాదీ ఆత్మ ఈ జన్మలోనే జ్ఞాన-యోగాలతో సంపన్నమయ్యారు. కనుక ఇప్పుడు తీసుకున్న జన్మలో జ్ఞానముతో అవసరము లేదు. కనుక ఆ ఆత్మ ఇప్పుడు జ్ఞానము తీసుకోదు. కానీ సత్యయుగ స్థాపనలో చాలా ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తారని మనకు తెలుసు. ఇక అడ్వాన్స్ స్థితి అనగా ఉదాహరణకు జానకీ దాది. అడ్వాన్స్ స్థితిలో ఉండేవారికి ఈ జన్మలోనే కృష్ణుని జన్మ చూసే అవకాశముంటుంది. అడ్వాన్స్ జన్మ అనగా కృష్ణుడు జన్మ తీసుకున్న తర్వాత కృష్ణుని పట్టాభిషేకము వరకు ఉండే సత్యయుగ సంగమ యుగములో జన్మ తీసుకుంటారు. ఈ ఆత్మలు అడ్వాన్స్ పార్టీలోని వారు కావచ్చు, అడ్వాన్స్ స్థితిలోని వారు కావచ్చు. ఈ విషయాలు పూర్తిగా అర్థము చేసుకొని తీవ్ర పురుషార్థము చేసేందుకై బాబా తెలిపిన విషయాలను సేకరించి స్వార్కు వారు హిందీలో తయారు చేశారు. ఆ పుస్తకాన్ని తెలుగులో అనువాదము చేసి ఇక్కడ మీకు 1వ భాగముగా తెలుగులో అందిస్తున్నాము. 2వ భాగము కొరకు ఎదురు చూడండి. ఈ విలువైన పుస్తకాన్ని బాగా చదివి మీ లక్ష్యాన్ని నిర్ణయించుకొని తీవ్ర పురుషార్థము చేయండి.



# అడ్వాన్స్ పార్టీ

## " అడ్వాన్స్ పార్టీ, అడ్వాన్స్ స్టేజ్ మరియు అడ్వాన్స్ జన్మల నిర్వచనము "

(సందేశము, 29-07-2010, మోహిని అక్కయ్య ద్వారా)

ఓంశాంతి. అవ్యక్త బాప్‌దాదా ఈ మూడు శబ్దాలను ఉచ్చరించారు. ఆ మూడింటికీ గల వేరు వేరు అర్థాలేమిటో, వాటి స్థితి ఏమిటో తెలుసుకోవడం కూడా చాలా అవసరం. ఎందుకనగా ఈ విశ్వ నాటకంలో ఈ పురుషోత్తమ సంగమ యుగానికి విశేష మహాత్మ్యముంది. ఈ శబ్దాలు బాబా వాడారంటే వాటితో మనకు ఎక్కడో అక్కడ సంబంధం కూడా తప్పక ఉంది. దాని కోసం మనం ఏదో ఒక విశేష పురుషార్థం కూడా తప్పక చేయాలి.

***అడ్వాన్స్ పార్టీ*** అనగా ఈ బ్రాహ్మణ జీవితంలోని కర్తవ్యాలను, పురుషార్థాన్ని పూర్తి చేసి దాని ద్వారా కర్మాతీతులై వెళ్లిన ఆత్మలు. వారు అడ్వాన్సు పార్టీలోకి వెళ్లి నూతన విశ్వ నవ నిర్మాణము కొరకు ముందు చేయవలసిన కర్తవ్యాలను చేయాలి. దాని కోసం విధులను రచించాలి, విధి విధానాన్ని తయారుచేయాలి. సత్యయుగంలో యోగబలముతో జన్మను ఆవిష్కరించుటే వారి ముఖ్య కర్తవ్యముగా ఉంది అనగా వీరి ద్వారా యోగబలముతో జన్మనిచ్చుట ప్రారంభమవుతుంది. ఎందుకనగా స్వర్గాన్ని, నరకాన్ని విభజించే ముఖ్యమైన హద్దు రేఖ ఇదే. యోగబలము మరియు భోగబలము ద్వారా సంతానాన్ని ఉత్పత్తి చేయడమే స్వర్గ స్థితిని, నరక స్థితిని స్పష్టం చేస్తుంది అనగా దీని ఆధారంతోనే స్వర్గము మరియు నరకము అనే పేర్లు వస్తాయి. అనగా ఈ సృష్టి చక్రము అమరలోకము, మృత్యులోకము అనే రెండు భాగాలుగా విభజింపబడుతుంది.

***అడ్వాన్స్ స్టేజ్‌లోని*** ఆత్మలనగా వర్తమాన బ్రాహ్మణ జీవితంలో

కర్మాతీత స్థితికి సమీపంగా చేరుకున్న వారు లేక చేరుకునేందుకు పురుషార్థం చేస్తున్నవారు అనగా వర్తమాన బ్రాహ్మణ జీవితంలో జ్ఞాన-యోగాల ద్వారా సంపన్నమై అడ్వాన్స్ పార్టీ లేక అడ్వాన్సు జన్మలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నవారు. అంతేకాక తమ దృష్టి-వృత్తి-స్థితి, మనసా-వాచా-కర్మణా పరమాత్మ సందేశాన్ని ఇతర ఆత్మలకు ఇవ్వడంలో తత్పరులుగా ఉన్నవారు. పరమాత్మని ద్వారా ఇవ్వబడిన యధార్థమైన జ్ఞానము అడ్వాన్సు స్టేజ్‌లోని ఆత్మల బుద్ధిలోనే ఉంటుంది.

***అడ్వాన్సు జన్మ*** అనగా సత్యయుగంలో ఆది జన్మ. అడ్వాన్సు జన్మలో వచ్చే ఆత్మలు అడ్వాన్సు పార్టీ నుండి వచ్చినవారైనా కావచ్చు, అడ్వాన్సు స్టేజ్‌లో ఉన్నవారైనా కావచ్చు. అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలు, ముందు పరమాత్ముడైన తండ్రి జతలో పరంధామానికి వెళ్తారు, మరలా వచ్చి సత్యయుగ ఆదిలో యోగబలం ద్వారా జన్మ తీసుకుంటారు. ఇక్కడి నుండే క్రొత్త కల్పం అనగా స్వర్గం ప్రారంభమవుతుంది.

**అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు స్టేజ్ మరియు అడ్వాన్సు జన్మ వారి గుణాలు, కర్తవ్యాలు మరియు విశేషతలు**

**అడ్వాన్సు పార్టీ :-**

అడ్వాన్సు పార్టీ వారిలో ఆత్మిక శక్తి ఉంటుంది. విశ్వకళ్యాణం చేయాలనే సంకల్పం ఉంటుంది. వారికి అవ్యక్త బాప్‌దాదా నుండి సహాయం కూడా లభిస్తుంది. కానీ అడ్వాన్సు స్టేజ్ వారి సమానంగా వారిలో జ్ఞానం స్పష్టంగా ఉండదు. వారికి కూడా ఎక్కేకళ ఉంటుంది. కానీ వారికి ఎక్కేకళ, దిగేకళ యొక్క జ్ఞానం ఉండదు. అనగా వారికి సహజంగా ఎక్కేకళ ఉంటుంది. సమయానుసారము బాబా వారిని వతనంలో ఎమర్జ్ చేస్తారు, వారికి అనుభవం చేయిస్తారు, వారికి



మార్గదర్శనం ఇస్తారు. దీని ద్వారా జ్ఞాన విషయాలు వారి బుద్ధిలో రివైజ్ అవుతూ ఉంటాయి. దీని ద్వారా వారికి సాకారంలో స్థాపనా కార్యం చేయడంలో సహయోగం లభిస్తుంది. అడ్వాన్సు పార్టీ వారు క్రొత్త ప్రపంచమైన సత్యయుగము కొరకు ఏర్పాట్లు చేయాలి. అడ్వాన్సు జన్మ తీసుకునే వారి కోసం యోగబలం ద్వారా జన్మ తీసుకునేందుకు ఏర్పాట్లు చేయలి. క్రొత్త ప్రపంచ నవ నిర్మాణం కొరకు సైన్సు మరియు టెక్నాలజీకి సంబంధించిన ఆత్మలను తయారుచేయాలి.

ఈ విధంగా మనం ఆలోచించినట్లయితే, అడ్వాన్సు పార్టీ వారు సత్యయుగ స్థాపన మరియు అక్కడి విధి-విధానాలను అనుసరించి, అనేక కర్తవ్యాలను కనుగొనాలి(ఆవిష్కరించాలి) మరియు చేయించాలి. వాటిలో ముఖ్యంగా యోగబలం ద్వారా గర్భ ధారణ చేసే మరియు జన్మనిచ్చే విధి - విధానాన్ని ఆవిష్కరించాలి అంతేకాక యోగబలం ద్వారా జన్మను కూడా ఇవ్వాలి.

అంతిమ సమయంలో మరియు సత్య - త్రేతా యుగాలలో నిర్మోహులుగా ఉండాలి, అంతేకాక సహజంగా దేహాన్ని త్యాగం చేయాలి ఎందుకనగా అక్కడ జబ్బులు మొదలైనవేమీ ఉండవు. ఇంద్రియాల అసమర్థత కూడా ఉండదు. కనుక సహజంగా ఎప్పుడు, ఎలా దేహాన్ని త్యాగం చేస్తారో అనే విషయం గురించి కూడా ఆలోచించాలి. ఇక్కడ అసాధ్యమైన జబ్బులున్నా ఆత్మలు దేహాలను త్యాగం చేయాలని కోరుకోరు. సత్యయుగంలోని స్థూల సాధనాలను, సంపదను నిర్మించాలి మరియు సత్యయుగ స్థాపన చేసేందుకు క్రొత్త-క్రొత్త ఆవిష్కారాలు చేయాలి, చేయించాలి.

సత్యయుగంలో మహళ్లు, విమానాలు మొదలైనవి తయారుచేసేందుకు విభిన్న సాధనాల అవసరం ఏదైతే ఉందో అవి

ఎలా తయారవుతాయి. ఎందుకనగా అక్కడ కలుషితం చేసే వస్తువులేవీ ఉండవు. అందువలన అక్కడ వాతావరణం కలుషితం కాకుండా ఉండే విధి-విధానము ఏదైనా తప్పక ఉంటుంది. దీనికి సౌరశక్తి ఒక ఉదాహరణ. ఇప్పుడు సౌరశక్తి ద్వారా విద్యుత్తు(కరెంట్) మొదలైన నిర్మాణాల ఆవిష్కరణ జరిగింది. విభిన్నమైన సాధనాలు తయారయ్యాయి. దీని కోసం విశేషమైన ప్రచారము-ప్రసారము జరుగుతున్నాయి. కంప్యూటర్ మొదలైన వాటిలో కూడా సంకల్పశక్తి మొదలైనవాటి ప్రయోగం జరుగుతోంది.

దీదీ అన్నారు - ఇప్పుడు ఎటువంటి సంఘటన(గ్రూపును) తయారు చేయాలంటే వారు నలువైపులా తిరిగి ఎటువంటి వైబ్రేషన్లను వ్యాపింపజేయాలంటే వాటి ద్వారా వ్యర్థం సమాప్తమై, సమర్థ సంకల్పాల ద్వారా సకాశ్ వ్యాపించాలి,........... బాబా అన్నారు - "ఈ ముద్దు పిల్లలు ఈ రోజు కూడా ఎక్కడ ఉన్నారో వారికి అందరి పట్ల శుభకళ్యాణ భావనలు ఉన్నాయి".

(సాకార బాబా, 20-06-2012 రివైజ్)

మీకు ఈ విషయం తెలుసు - మనందరము పాత్రధారులము, ప్రతీ ఒక్కరు డ్రామాలో నిశ్చితమై ఉన్న తమ పాత్రను అభినయించాలి. ఆత్మ ఒక శరీరాన్ని వదిలి మరొక శరీరాన్ని తీసుకొని తన పాత్రను అభినయిస్తుంది. ఇప్పుడు ఎవరు ఏ సంస్కారాలను తీసుకెళ్తారో, వారు అక్కడ గుప్తంగానైనా సేవ చేస్తారు. ఆత్మలో సంస్కారమైతే ఉంటుంది కదా! ఎవరైతే సేవాధారి పిల్లలుగా ఉంటారో, వారికి గౌరవం కూడా ఉంటుంది. భారతదేశానికి కళ్యాణము చేయువారు కేవలం పిల్లలైన మీరు మాత్రమే. మిగిలినవారంతా అకళ్యాణమే చేస్తారు ఎందుకనగా వారు పతితులుగా అవుతారు, ఇతరులను పతితులుగా చేస్తారు.



అడ్వాన్సు పార్టీ వారు, అడ్వాన్సు స్టేజ్‌లో ఉన్న ఆత్మలకు, అడ్వాన్సుగా జన్మ తీసుకునే ఆత్మలకు మధ్య ఒక వారధి వంటి వారు(కలిపే గొలుసు వంటివారు). కావున వారిలో ఇరువురి గుణాలు-ధర్మాలు-సంస్కారాలు ఉంటాయి. వారికి తమ జీవితంలో ఏ విధమైన దు:ఖము, అశాంతి ఉండదు. కానీ అన్య ఆత్మల దు:ఖాలను - బాధలను తొలగించాలనే సంకల్పం తప్పకుండా వారిలో ఉంటుంది. దాని అనుసారంగా వారి పురుషార్థం జరుగుతుంది. ఉదాహరణానికి గౌతమ బుద్ధునికి ఉండిన సంకల్పము, సంస్కారము.

అడ్వాన్స్ స్టేజ్:-

(సాకార బాబా, 20-06-2012 రివైజ్)

అడ్వాన్సు స్టేజియే మొత్తం కల్పంలో సర్వ శ్రేష్ఠమైన స్టేజ్ (స్థితి). ఇది ఏ అడ్వాన్సు పార్టీ మరియు అడ్వాన్సు జన్మకు ఆధారము. ఈ జీవితములో అనుభవమయ్యే ముక్తి-జీవన్ముక్తి ఆత్మ యొక్క సంపూర్ణత-సంపన్నతలు మొత్తం కల్పంలో ఇంకెప్పుడూ అనుభవం కావు. కావున ఈ జీవితము యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్నవారే, ఈ జీవితంలో సత్యమైన సుఖాన్ని అనుభవం చేస్తారు. వర్తమాన సంగమయుగ జీవితంలో యదార్థమైన జ్ఞానాన్ని ధారణ చేసి, పరమ శాంతి, పరమ శక్తి, పరమానందము, పరమ సుఖాలను అనుభవం చేసి ఇతరులచే చేయించుటే అడ్వాన్సు స్టేజ్ వారి విశేషత మరియు గుణము - ధర్మము. ఇదే వారి గొప్పతనము. అడ్వాన్సు స్టేజ్ వారే సర్వాత్మలకు పరమాత్మని సందేశాన్ని ఇవ్వాలి అంతేకాక ముక్తి-జీవన్ముక్తులకు దారిని కూడా తెలపాలి. అడ్వాన్సు స్టేజ్ వారు దేహము మరియు దేహ ప్రపంచం నుండి అతీతంగా అయ్యి, తమ ఆత్మిక స్వరూపంలో స్థితమై పరమ శాంతిని, పరమ శక్తిని అనగా

ముక్తిని అనుభవం చేస్తారు. అడ్వాన్స్ స్టేజ్ వారు దేహము మరియు దేహ ప్రపంచము నుండి అతీతమై, ఫరిస్తా రూపాన్ని ధారణ చేసి, అవ్యక్త బాప్‌దాదాతో పాటు విశ్వకళ్యాణ సేవ చేస్తూ పరమానందాన్ని అనుభవం చేస్తారు. అడ్వాన్సు స్టేజ్ వారు ఈ విశ్వ నాటకమును గురించిన జ్ఞానాన్ని ధారణ చేసి, ఈ నాటకాన్ని సాక్షీగా ఉండి చూస్తూ, ట్రస్టీగా అయ్యి(నిమిత్తమై) పాత్రను అభినయిస్తూ, పరమ సుఖాన్ని అనుభవం చేస్తారు. సాకారంలో దేవతలకు కూడా దుర్లభమైన పరమాత్మ మిలనములోని సుఖమును అడ్వాన్సు స్టేజ్ వారు మాత్రమే చేస్తారు.

ఈ అడ్వాన్సు స్టేజ్‌లో స్థితులై శ్రేష్ఠ పురుషార్థము చేసి, విశ్వకళ్యాణ సేవ చేయడం మరియు ఈ విశ్వనాటకము ద్వారా ఆనందాన్ని పొందడం మరియు అన్య ఆత్మలకు కూడా ఆనందపు అనుభూతిని చేయించడం బ్రాహ్మణులైన మన పరమ కర్తవ్యము. ఇప్పుడు కూడా మనలో కొంతమంది ఆత్మలు అడ్వాన్సు పార్టీలోకి వెళ్తారు లేక వెళ్లేవారు ఉన్నారు. వారు ఇప్పటి ధారణ మరియు కర్తవ్యము ఆధారంగానే అడ్వాన్సు పార్టీలోకి వెళ్లి ఆ కర్తవ్యాన్ని పూర్తి చేయగలుగుతారు మరియు అడ్వాన్సు జన్మను తీసుకొని, క్రొత్త విశ్వంలోని శ్రేష్ఠ సుఖాన్ని అనుభవం చేయగలుగుతారు. వారి అడ్వాన్సు స్టేజ్ ఆధారంగానే వారికి క్రొత్త సంబంధాలు, సాధన-సంపత్తులు ప్రాప్తి అవుతాయి.

అడ్వాన్సు స్టేజ్ వారి జీవితంలో మాయ వలన లేక తమ కర్మల లెక్కచారం కారణంగా కొన్ని విఘ్నాలు కూడా వస్తాయి. కానీ యదార్థ పురుషార్థం కారణంగా ఆ విఘ్నాలు విఘ్నాలుగా కాక పరీక్షల రూపంలో అనుభవమవుతాయి. అందువలన అవి ఎక్కేకళకు ఆధారంగా అవుతాయి.

భారతదేశము పవిత్రంగా ఉండేదని, దానిని నిర్వికారి



ప్రపంచమని అంటారని మీకు తెలుసు. ఆ సమయంలో మీరు చాలా సుఖంగా, సదా ఆరోగ్యవంతులుగా, సదా ధనవంతులుగా ఉండేవారు. ఇప్పుడు భారతదేశము వికారీగా, పతితంగా అయ్యింది,......... మీరు శ్రీమతం అనుసారంగా చదవాలి, చదివించాలి. ఇదే మీ వ్యాపారము. ఇకపోతే జన్మ-జన్మాంతరాల కర్మభోగము చాలా ఉంది. కొంతమందికి హార్ట్ ఫెయిల్ అవుతుంది. కొంతమంది జబ్బుపడ్తారు - ఇదంతా డ్రామాలో నిర్ణయించబడి ఉందని భావించాలి. బహుశా వారు మరో పాత్ర అభినయించాల్సి ఉంది. ఇందులో దు:ఖించాల్సిన విషయమేదీ లేదు".

**(అవ్యక్త బాప్‌దాదా 15-09-1974 రివైజ్)**

"అది జ్ఞానరూపీ దర్పణంలో తమ రూపాన్ని చూసుకోవడం, ఇదే విధంగా ఇప్పుడు మీ ప్రకాశవంతమైన ఫరిస్తా రూపము స్పష్టముగా కనిపించాలి అంతేకాక అనుభవమవ్వాలి. నడుస్తూ, తిరుగుతూ, మాట్లాడుతూ, " నేను ప్రకాశ స్వరూపాన్ని, నేను ఫరిస్తా నడుస్తున్నాను, నేను ఫరిస్తాను మాట్లాడుతున్నాను" అని అనుభవమవ్వాలి. అప్పుడే మీ స్మృతి మరియు స్థితుల ప్రభావం ఇతరుల పై పడుతుంది. కర్తవ్యం చేస్తున్నా నేను ఫరిస్తాను, ఈ కార్యం కొరకు నిమిత్తమై ఈ భూమి పై పాదాలు మోపుతున్నాను. కానీ నేను అవ్యక్త దేశ వాసిని.

అనన్య రత్నాలు లైట్ హౌస్ వలె తిరుగుతూ నలువైపులా ప్రకాశమును ఇస్తూ ఉంటారు. లైట్ హౌస్ రూపం కూడా ప్రాక్టికల్‌గా ఉండాలి కదా....... సూర్యుడు తన ప్రకాశాన్ని ఒక స్థానానికి మాత్రమే ఇస్తాడా? లేదు కదా. కనుక మీ విశేష శక్తి రూపీ కిరణాలు కూడా నలువైపులా వ్యాపించాలి కదా! లేకుంటే మీరు మాస్టర్ సర్వశక్తివంతులు, జ్ఞాన నక్షత్రాలని ఎలా ఋజువవుతుంది ? మాస్టర్ జ్ఞాన సూర్యులు అనగా తండ్రి సమానము.

"ప్రకాశ చక్రము కూడా ఉండాలి, అంతేకాక సేవ చేయునప్పుడు ప్రకాశాన్ని వ్యాపింపజేసే చక్రము కూడా ఉండాలి. అప్పుడే మిమ్ములను చక్రధారులు అని అంటారు. ఇటువంటి చక్రధారులే చక్రవర్తి రాజులుగా అవ్వగలరు. నడుస్తూ, తిరుగుతూ ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికి లైట్ చక్రము కనిపిస్తుంది. ఆ లైట్ చక్రము స్థూలమైన కనులకు కనిపించినట్లే అనుభవమవుతుంది. అదే విధంగా మీకు కూడా అనుభవమవుతుంది. చూస్తూ, చూస్తూ స్వయం వారు కూడా అదృశ్యమవుతారు(అనగా వారు కూడా అశరీరులుగా అయిపోతారు)."

(అవ్యక్త బాప్‌దాదా 30-09-1975 - 28-10-2012 రివైజ్)

" రాస్ అనగా రాశి కలియుట. రాశి కలియుట అనగా స్వభావ-సంస్కారాలు, గుణాలు మరియు సేవ ఇవన్నీ మిలనంలో కనిపించాలి. సమానంగా అయితే కాలేరు. నంబరైతే ఉండనే ఉంటుంది కానీ వ్యత్యాసము ఎంత కొద్దిగా ఉంటుందంటే వ్యత్యాసమే లేనట్లు కనిపిస్తుంది,........ ఒకరిలో మరొకరు ఇమిడిపోయి ఒక్కటిగా అయిపోయారనే గాయనమేదైతే ఉందో అది ఈ మహారథుల మిలనము గురించిన గాయనమే. తండ్రిలో ఇమిడిపోయారు అనగా తండ్రి స్వరూపంగా అయిపోయారు.

తండ్రిలో ఇమిడిపోవడం అనగా సమానమైపోవడం అనగా సమాన స్వరూపాన్ని అనుభవం చేయడం. ఆ సమయంలో తండ్రి మరియు మహారథీ పిల్లల స్వరూపంలో, గుణాలలో వ్యత్యాసాన్ని అనుభవం చేయరు. సాకారంలో ఉంటున్నా నిరాకార స్వరూప ప్రేమలో మునిగిపోయి దేహాన్ని మర్చిపోయి ఉంటారు. కనుక స్వరూపం కూడా తండ్రి సమానంగా అయిపోయింది. సాకారంలో బ్రహ్మాబాబా ఎలా అనుభవం చేశారో, అలా తండ్రిలోని సర్వగుణాలు స్వయంలో



అనుభవమవుతాయి.

సాగరంలో ఇమిడిపోవడం అనగా స్వయంలో సంపూర్ణ స్థితిని అనుభవం చేయడం. ఇప్పుడు ఈ అనుభవాన్ని ఎక్కువగా చేయవలసి ఉంది. ప్రతీ సంకల్పం ద్వారా వరదాని, దృష్టి ద్వారా వరదానిగా అయ్యి దృష్టితో తృప్తి పరచేవారు. బాప్‌దాదా ప్రతీ పుత్రుని సమీపతను చూస్తారు. లీనమవ్వడం అనగా ఇమిడిపోవడం. అమృతవేళ సమయంలో విశేషంగా ఇటువంటి శక్తిశాలీ స్థితిని అనుభవం చేయాలి. ఇటువంటి అనుభవం చేస్తే దాని ప్రభావము మొత్తం రోజంతా నడుస్తుంది.

(సాకార బాబా 07-11-2012 రివైజ్)

ఇప్పుడు మీ సమయం చాలా విలువైనది. దీనిని వ్యర్థం చేయరాదు. భక్తి మార్గంలో చాలా సమయాన్ని వ్యర్థం చేస్తూ వచ్చారు.... యోగంలో ఎటువంటి అభ్యాసం ఉండాలంటే, భలే ఎంత పెద్ద శబ్దాలున్నా, భూకంపము వచ్చినా, బాంబులు పడుతూ ఉన్నా భయపడరాదు. రక్త నదులు ప్రవహిస్తాయని మీకు తెలుసు కదా! ఇక పోను పోను చాలా ఆపదలు రానున్నవి.

అడ్వాన్సు జన్మ: (29-07-10, మోహినీ బహన్ ద్వారా సందేశము) :-

అడ్వాన్సు జన్మ అనగా సత్యయుగంలో మొట్టమొదట వచ్చే ఆత్మల జన్మ. అడ్వాన్సు జన్మలోని ఆత్మలకు సుఖ-శాంతుల సాధనాలు, సంపదలు అధిక పరిమాణంలో తమ సతోప్రధాన స్వరూపంలో లభిస్తాయి. వారికి ప్రకృతి దాసీగా ఉంటుంది. అందువలన సమయానుసారము, అవశ్యకత అనుసారము అన్ని ప్రాప్తులు స్వతహాగా ఉంటాయి. కనుక వారు వాటి కొరకు సంకల్పం చేసే అవసరం కూడా ఉండదు. కనుకనే దేవతలను 'ఇచ్ఛా మాత్రం అవిద్య'(కోరికలంటే

ఏమిటో తెలియనివారని) అని అంటారు. అయితే వారిలో అడ్వాన్సు స్టేజ్ వారి సమానంగా జ్ఞానముండదు మరియు వారికి అడ్వాన్సు పార్టీ వారి సమానంగా అవ్యక్త బాప్‌దాదా పాలన కూడా లభించదు. కనుక వారికి దిగేకళ ఉంటుంది. దిగేకళలో ఉంటూ కూడా వారికి మేము దిగేకళలో ఉన్నామని తెలియనే తెలియదు అనగా మేము దు:ఖము, అశాంతి వైపు వెళ్తున్నాము, కొంత సమయం తర్వాత మా జీవితంలో దు:ఖము - అశాంతులు అనుభూతి అవుతాయని వారికి తెలియదు. ఒకవేళ వారికీ జ్ఞానము తెలిసి ఉంటే వారికి లభించిన సర్వ ప్రాప్తి సంపన్నమైన సుఖము ఎగిరిపోయి చింత పట్టుకునేది.

అడ్వాన్సు పార్టీ మరియు అడ్వాన్సు స్టేజ్ వారి కర్తవ్యాల గురించి అవ్యక్త బాప్‌దాదా, దాదీజీ దేహాన్ని త్యాగము చేసిన సమయంలో అనేక విషయాల గురించి విస్తారంగా వివరించారు. బాబా ఈ విషయంలో ఏమేమి తెలిపించారో ఆ విషయాలన్నీ క్రింద వ్రాయబడ్డాయి.

అడ్వాన్సు పార్టీ వారు మృత్యువు పైన విజయాన్ని పొందే సఫలమైన అభ్యాసమును అనగా సమయానికి సహజంగా, కూర్చుని కూర్చునే దేహాన్ని త్యాగం చేసే విధిని కనుగొనుట మరియు విధానమును తయారు చేయుట మొదలైన కార్యాలు చేయాలి. దాని కొరకు దేహ సహితంగా దేహ సంబంధాల నుండి సహజంగా నిర్మోహులుగా అవ్వడం మరియు ఈ దేహంలో ఉంటూ దేహము నుండి అంతర్ధానమయ్యే సఫలమైన అభ్యాసమును చేయాలి. ఈ దేహము నుండి అతీతంగా అయ్యే మరియు సేవ చేసే సంస్కారాన్ని వారు తమ పూర్వ జన్మ అనగా బ్రాహ్మణ జీవితం నుండి తీసుకెళ్లారు. కావున వారిలో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ దేహము నుండి అంతర్ధానం అయ్యే శక్తి ఉంది అనగా ఈ దేహము, దేహ ప్రపంచము నుండి



అతీతమై తమ మూల స్వరూపంలో స్థితులవుతారు. ఈ దేహము మరియు దేహ ప్రపంచము ఆ ఆత్మలను ఆకర్షించవు. అడ్వాన్సు స్టేజ్ వారు కూడా ఈ అభ్యాసము చేయాలి. ఇప్పటి ఈ అభ్యాసం ద్వారానే అడ్వాన్సు జన్మను తీసుకునే వారికి సత్యయుగంలో సహజంగా దేహాన్ని త్యాగం చేసి, క్రొత్త దేహాన్ని ధారణ చేసే శక్తి ఉంటుంది. దీని ద్వారా వారికి మృత్యువు వలన కలిగే దు:ఖము మరియు మృత్యువును గురించిన ఏ భయమూ ఉండదు. ఈ పురుషార్థమును అడ్వాన్స్ పార్టీ మరియు అడ్వాన్స్ స్టేజ్ ఇరువురూ చేయవలసి ఉంటుంది. కానీ అడ్వాన్సు పార్టీ వారు స్వాభావిక రూపంలో చేస్తారు, అడ్వాన్సు స్టేజ్ వారు తెలుసుకొని చేస్తారు అనగా వారి బుద్ధిలో ఈ మొత్తం జ్ఞానమంతా ఉంటుంది.

దీదీ అన్నారు - బాబా, అకస్మాత్తుగా జరిగే విషయం గురించి చెప్పేవారు. కానీ బాబా సమయానికి ముందే సైగ తప్పకుండా చేస్తారని ఇప్పుడు అనిపిస్తుంది. ఒకవేళ మనము మన సూక్ష్మ బుద్ధి ద్వారా ఆ సైగలను గ్రహించినట్లయితే మన కళ్యాణాన్ని చేసుకోవచ్చు...... ఎవరైతే తండ్రికి ఆజ్ఞాకారి, విశ్వాసపాత్రులు, నిజాయితీపరులు, యజ్ఞ సేవకులైన పిల్లలున్నారో, ఆత్మాభిమానులుగా ఉన్నారో వారు "మా ద్వారా నలువైపులా ఆత్మాభిమాని స్థితి యొక్క వైబ్రేషన్లు వ్యాపిస్తూ ఉన్నాయి" అని అనుభవం చేస్తారు మరియు వారు స్వయం అతీతంగా ఉంటూ ఇతర ఆత్మలను కూడా అతీతంగా చేస్తారు.

### " అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు స్టేజ్, అడ్వాన్సు జన్మ మరియు సంగమ యుగ సమయం "

ఓంశాంతి. సంగమ యుగంలో అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు స్టేజ్ మరియు అడ్వాన్సు జన్మ ఈ మూడు రకాల ఆత్మలకు ఏ

సంబంధముంది అనే జ్ఞానం కూడా మనకు అవసరము. దీని ద్వారా మన పురుషార్థంలో కూడా సహాయం లభిస్తుంది అనగా మనం ఏ పురుషార్థం చేయాలో అర్థమవుతుంది అంతేకాక మనకు మన వర్తమానంలో చేయవలసిన యదార్థ కర్తవ్యానికి ప్రేరణ కూడా లభిస్తుంది. దీని ద్వారా ఆత్మ యదార్థమైన కర్తవ్యం చేయడంలో సమర్థంగా అవుతుంది అంతేకాక ఆ కర్తవ్యం చేయడం వలన ఆత్మకు సంతోషం కూడా లభిస్తుంది.

సంగమయుగ సమయం ఎప్పటి నుండి ఎప్పటి వరకు ఉంటుంది. ఈ జ్ఞానమున్న వారే ఈ సత్యాన్ని అనుభవం చేయగలరు అంతేకాక దాని అనుసారం కర్తవ్యాన్ని కూడా చేయగలరు.

ఇది కల్పము యొక్క సంగమ యుగము. ఇది రెండు భాగాలుగా విభజింపబడి ఉంది. ఒకటి పాత కల్పంలోని సమయము, రెండవది నూతన కల్పములోని సమయం. ఎప్పటి నుండి పరమపిత పరమాత్మ ఈ భూమి పైకి వస్తారో, అప్పటి నుండి సంగమయుగం ప్రారంభమవుతుంది. ఎప్పుడైతే పరమాత్మ పరంధామానికి వెళ్తారో, అప్పుడు వినాశనం ఆరంభమవుతుంది. దీనితో ఇతర ఆత్మలు కూడా తమ దేహాలను త్యాగము చేసి, పాత లెక్కాచారాలను చుక్తా చేసుకొని పరమాత్మ జతలో పరంధామములోకి వెళ్తాయి. అప్పటివరకు ఉన్న సమయం పాత కల్పములోని సంగమ సమయం అవుతుంది. దాని తర్వాత అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలు రావడం ప్రారంభవుతుంది. వారి జన్మ యోగబలం ద్వారా జరుగుతుంది. అనగా ఎప్పటి నుండి యోగబలం ద్వారా జన్మను తీసుకునే, ఇచ్చే సాంప్రదాయం ప్రారంభమవుతుందో, అప్పటి నుండి నూతన కల్పములోని సంగమ సమయం ప్రారంభమవుతుంది. ఆ సమయము లక్ష్మీ-నారాయణులు సింహాసనాధికారులుగా అయ్యేంత వరకు నడుస్తుంది. ఎందుకనగా



అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలకు జన్మనిచ్చి, వారి పాలన చేసే అడ్వాన్సు పార్టీ ఆత్మలు పాత కల్పానికి చెందినవారుగానే ఉంటారు. ఎందుకనగా వారి జన్మ భోగబలం ద్వారానే జరుగుతుంది. కానీ నూతన కల్పములోని సంగమ సమయము, పాత కల్పంలోని సంగమ సమయము కన్నా చాలా తక్కువగా ఉంటుంది. అనగా 25-30 సంవత్సరాలు మాత్రమే ఉంటుంది.

విశ్వ నాటకానికి అంటు కట్టే జ్ఞానము మరియు సంగమ యుగములోని సమయము చాలా మహత్వపూర్ణమైనది మరియు చాలా ఆనందమయమైనది. దీని వాస్తవికతను ఎవరైతే తెలుసుకుంటారో, దానిని గురించి ఆలోచిస్తారో వారు దీని పరమానందమును అనుభవము చేస్తారు. ఈ సంగమ యుగంలోని సుఖమును అతీంద్రియ సుఖమని అంటారు. ఈ సంగమ యుగంలో మాత్రమే ఆనందానుభూతి కలుగుతుంది. నూతన ప్రపంచంలో కాదు అనగా నూతన ప్రపంచంలో సుఖ సాధనాలు అధిక శాతంలో ఉంటాయి, వాటి ద్వారా ఆత్మలు సుఖంగా ఉంటారు. కానీ అక్కడ ఆనందం ఉండదు. వారి ఆ సుఖము కూడా దిగేకళకు చెందినదిగా ఉంటుంది. అతీంద్రియ సుఖము అనగా ఆనందము ఎక్కేకళకు చెందిన సుఖము. అడ్వాన్స్ పార్టీలోని ఆత్మలు అడ్వాన్సు స్టేజ్ అనగా బ్రాహ్మణ జీవితంలోని వారికి మరియు అడ్వాన్సు జన్మ అనగా సత్యయుగంలో మొట్టమొదటి జన్మ తీసుకునేవారికి మధ్యలో ఒక వారధి వంటి వారు. కావున వారి(అడ్వాన్స్ పార్టీ)లో ఇరువురి గుణాలు, ధర్మాలు, సంస్కారాలు ఉంటాయి అనగా వారిలో సంగమ యుగములోని సంస్కారాలూ ఉంటాయి, సత్యయుగ జీవితంలోని సంస్కారాలు కూడా ఉంటాయి. అవ్యక్త బాప్‌దాదా కూడా అన్నారు - వారు సేవా సంస్కారాలను తీసుకొని వెళ్లారు కనుక వారు సేవలోనే

బిజీగా ఉంటారు, వారి పాలన కూడా అవ్యక్త బాప్‌దాదా అనగా అవ్యక్త బ్రహ్మాబాబా ద్వారానే జరుగుతుంది అంతేకాక బ్రాహ్మణాత్మల వృత్తి మరియు వైబ్రేషన్స్ ద్వారా కూడా వారికి సహాయం లభిస్తుంది. కానీ ఇక్కడ ఆలోచించవలసిన విషయమేమంటే, ఈ ప్రక్రియ వినాశ సమయం వరకు మాత్రమే నడుస్తుంది. తర్వాత వారు మొత్తం కార్యాన్ని తమ ఆత్మిక శక్తి ఆధారంగా చేస్తారు. వారి ద్వారా బ్రాహ్మణ జీవిత కర్తవ్యము అనగా విశ్వ నవ నిర్మాణము చేసే సేవ కూడా జరుగుతూనే ఉంటుంది. అనగా వారి ద్వారా నూతన విశ్వ నవ  నిర్మాణ కర్తవ్యం కూడా జరుగుతుంది. వారి జన్మ ఏ పరివారంలో జరిగిందో ఆ పరివారము మంచి సంస్కారాలు కలిగి, ఆర్థిక దృష్టితో కూడా సంపన్నంగానే ఉంటుంది. ఈ విషయం గురించి పరమాత్మ మనకు సాకారం ద్వారా కూడా జ్ఞానమిచ్చారు, అవ్యక్త బాప్‌దాదా కూడా ఇలా చెప్పారు - వారి జన్మ తప్పకుండా అటువంటి సంపన్న మరియు శ్రేష్ఠ సంస్కారాలు కలిగిన పరివారంలోనే జరుగుతుంది. దాది ప్రకాశమణి దేహాన్ని త్యాగము చేసిన సమయంలో కూడా బాప్‌దాదా ఇటువంటి సందేశాన్నే  ఇచ్చారు.

మరలా బాబా అన్నారు - " మీరైతే పిల్లల సేవ కోసం అడ్వాన్స్ పార్టీలోకి వెళ్లారు. ఎందుకనగా మీ రాజ్యంలో ఏ పిల్లల జన్మ జరిగేది ఉందో అది పవిత్ర జన్మ అవుతుంది. నూతన రాజ్యంలో జన్మ తీసుకునే పిల్లలు ఎవరైతే ఉన్నారో, వారి కోసం మీరు మరియు నా మహారథీ పిల్లలే నిమిత్తంగా అవుతారు. ఏ విధంగా యజ్ఞ స్థాపనలో మహారథులు నిమిత్తంగా అయ్యారో, అదే విధంగా ఈ యోగ బలం ద్వారా జన్మను ఇచ్చేందులో కూడా అటువంటి యోగయుక్తులైన పిల్లలే నిమిత్తంగా అవుతారు. అందుకే పిల్లలైన మీరు ఈ పాత్ర అభినయించవలసి వచ్చింది". కావున బాబా ఈరోజు ఈ రహస్యాన్ని ఓపన్ చేశారు.



(అవ్యక్త బాప్‌దాదా, 24-06-2012 సందేశం, గుల్జారీ దాదీ ద్వారా సందేశము)

పైన వ్రాసిన అవ్యక్త బాప్‌దాదా మహావాక్యాల పై విచారం చేసిన తర్వాత పరిశీలించవలసిన విషయమేమంటే, సంగమ యుగము ఇప్పుడింకా ఎంత సమయం నడుస్తుంది ?

అడ్వాన్సు పార్టీలోని మహారథులు అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలకు యోగబలం ద్వారా జన్మనిస్తారా ? లేక వారు అటువంటి నిమిత్త ఆత్మలను తయారు చేస్తారా? ఒకవేళ వారే స్వయంగా జన్మనిస్తే ఆ పిల్లలను వారే 20-25 సంవత్సరాల వరకు పాలన చేస్తారా? ఒకవేళ వారే పాలన చేస్తే మొట్టమొదటి అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలు ఎవరై ఉంటారు ? ఎందుకనగా ఆ మహారథీ ఆత్మలు తర్వాత జన్మ తీసుకోగలరా? ఒకవేళ అడ్వాన్సు పార్టీలోని మహారథీ ఆత్మలు యోగబలం ద్వారా జన్మనిచ్చేందుకు తర్వాత అడ్వాన్సు పార్టీలోకి వచ్చే ఆత్మలను తయారు చేసి, వారు పరంధామానికి వెళ్లి మళ్లీ వచ్చి అడ్వాన్సు జన్మ తీసుకుంటే ఇప్పుడింకా ఎంతమంది ఆత్మలు అడ్వాన్సు పార్టీలోకి వెళ్తాయి ?

అడ్వాన్సు పార్టీలోని మహారథీ ఆత్మలు అడ్వాన్సు జన్మను తీసుకునే ఆత్మలకు యోగబలం ద్వారా జన్మనిచ్చి, కొంత  సమయం తర్వాత శరీరాన్ని వదిలి పరంధామానికి వెళ్లి మరలా వచ్చి క్రొత్త జన్మ తీసుకుంటే ఆ అడ్వాన్సు జన్మను తీసుకునే ఆత్మల పాలన తర్వాత వెళ్లే అడ్వాన్సు పార్టీ ఆత్మలు చేస్తారని అనుకుంటే ఇంకా ఎంతమంది ఆత్మలు అడ్వాన్సు పార్టీలోకి వెళ్తారు? సంగమ యుగము ఇంకా ఎంత సమయం నడుస్తుంది ?

ఈ నూతన ప్రపంచ స్థాపన జరిగే రహస్యం చాలా లోతైనది

మరియు రహస్యమయమైనది. కావున ఇవన్నీ ఆలోచించుటకు యోగ్యమైన విషయాలు. వీటి గురించి ఆలోచిస్తూ, సంగమ యుగములో పరమానందమునిచ్చే జీవితములోని ఆనందాన్ని పొందాలి. ఈ జీవితములో ఎప్పుడూ విసుగు చెందరాదు మరియు సత్యయుగం పై ఆశతో కూడా జీవించరాదు. మనము పురుషార్థం చేసినట్లయితే మన భవిష్యత్తు తప్పక చాలా బాగుంటుంది. వారు అడ్వాన్సు పార్టీలో ఉండనీ లేక సత్యయుగంలో ఉండనీ, వారి భవిష్యత్తు చాలా బాగుంటుంది.

(అవ్యక్త బాప్‌దాదా, 02-02-2012)

బాప్‌దాదా ప్రియ స్మృతులతో పాటు ఈ స్మృతిని కూడా ఇప్పిస్తున్నారు - " ఈ  సంగమ యుగ సమయము చాలా శ్రేష్ఠమైన మనోహరమైన సమయము. ఈ సంగమయుగ సమయంలోనే తండ్రి ద్వారా సర్వ ఖజానాలు లభిస్తాయి." సంగమ యుగంలోని ఒక్కొక్క సెకండు మహోన్నతమైనది. అందువలన  సంగమయుగ సమయ విలువను సదా మీ బుద్ధిలో ఉంచుకోండి. సంగమ యుగంలోని ఒక్కొక్క సెకండు ఎంత ప్రాప్తి చేయిస్తుంది!...... బ్రాహ్మణుల హృదయంలో అప్రాప్తి వస్తువేదీ ఉండదు. "పొందవలసింది పొందేశాము". ఇప్పుడు దానిని కార్యంలో ఉపయోగిస్తూ, తీవ్ర పురుషార్థులై  సమయాన్ని సమీపంగా తీసుకు రండి.

(అవ్యక్త బాప్‌దాదా, 10-09-1975)

మొత్తం కల్పంలో కేవలం ఈ సంగమ యుగానికి మాత్రమే డ్రామా ప్లాను అనుసారంగా వరదానముంది. అది ఏది? ప్రత్యక్ష ఫలమునిచ్చే  వరదానము  కేవలం సంగమ యుగానికి మాత్రమే ఉంది,...... సంగమయుగ విశేషత ఏమంటే, ఈ యుగంలోనే తండ్రి



కూడా ప్రత్యక్షమవుతారు, ఉన్నతోన్నతమైన బ్రాహ్మణులు కూడా ప్రత్యక్షమవుతారు. మీ అందరి 84 జన్మల కథ కూడా ప్రత్యక్షమవుతుంది. శ్రేష్ఠమైన జ్ఞానము కూడా ప్రత్యక్షమవుతుంది. ఈ కారణంగానే ప్రత్యక్ష ఫలము లభిస్తుంది.

### అడ్వాన్సు పార్టీ మరియు సంగమ యుగము

అడ్వాన్సు పార్టీ వారి సంగమ సమయము పాత కల్పములోనూ ఉంటుంది, క్రొత్త కల్పములోనూ అనగా రెండిటిలోనూ ఉంటుంది. ఎందుకనగా అడ్వాన్సు పార్టీ వారు పాత కల్పంలో అనగా పాత ప్రపంచంలో ఉంటూ, క్రొత్త ప్రపంచ నవ నిర్మాణం కోసం ఆత్మలను తయారు చేయాలి. అంతేకాక  కొత్త కల్పం అనగా క్రొత్త ప్రపంచంలో రాబోయే అడ్వాన్స్ జన్మ తీసుకునే ఆత్మలకు జన్మను కూడా ఇవ్వాలి, వారిని పాలన కూడా చేయాలి. ఇటువంటి అడ్వాన్సు పార్టీ ఆత్మల జన్మ పాత కల్పంలోని సంగమ సమయంలోనే జరుగుతుంది. కానీ వారు వారి దేహాన్ని కొత్త కల్పంలోని సంగమ సమయంలో  త్యాగం చేసి పరంధామానికి వెళ్లి మళ్లీ  కొత్త కల్పంలోని సంగమ సమయంలో జన్మ తీసుకుంటారు. అడ్వాన్సు పార్టీ వారి జీవితంలో దిగే కళ విషయం ఉండదు. వారు జ్ఞాన సంపర్కంలో లేకపోయినా ఎక్కే కళలోనే ఉంటారు. ఎందుకనగా వారి సంబంధం సూక్ష్మంగా అవ్యక్త బాప్‌దాదాతో ఉండనే ఉంటుంది. బాబా వారిని సంరక్షిస్తూనే ఉంటారు.

### అడ్వాన్సు స్టేజ్ మరియు సంగమ యుగము

అడ్వాన్సు స్టేజ్ ఆత్మలు కార్యం చేసే సమయం పాత కల్పంలోని సంగమ సమయంలోనే పూర్తి అయిపోతుంది. ఎందుకనగా వారు పాత శరీరాలను వదిలి అడ్వాన్సు పార్టీలోనికైనా వెళ్తారు లేక అంతిమ సమయంలో శరీరాలను వదిలి పరమాత్మతో పాటు పరంధామానికి

వెళ్లి క్రొత్త కల్పంలోని సంగమ సమయంలో వచ్చి అడ్వాన్సు జన్మ తీసుకుంటారు. అడ్వాన్సు స్టేజ్ వారి జీవితంలో ఎక్కడం మరియు దిగడం రెండూ జరుగుతాయి. కానీ దిగే కళ నెమ్మదిగా ఉంటుంది, ఎక్కే కళ తీవ్రంగా ఉంటుంది. కావున వారు ఎక్కుతూ(ఉన్నతమౌతూ) అంతిమంలో తమ కర్మాతీత స్థితిని పొందుతారు.

(అవ్యక్త బాప్‌దాదా, 22-12-1995)

"ప్రతీ ఒక్కరి హృదయంలో పరమాత్మ ప్రేమ ఇమిడిపోయి ఉంది. ఈ పరమాత్మ ప్రేమ కూడా ఈ ఒక్క జన్మలో మాత్రమే ప్రాప్తిస్తుంది. 83 జన్మలు దేవతలు మరియు సాధారణ ఆత్మల ద్వారా మాత్రమే ప్రేమ లభించింది. కేవలం ఈ సంగమ యుగంలోనే ఒక్క జన్మలో మాత్రమే పరమాత్మ ప్రేమ లభించింది. ఆత్మల ప్రేమ మరియు పరమాత్మ ప్రేమ రెండింటికీ ఎంత తేడా ఉందో మీరు తెలుసుకున్నారు కదా !".

### అడ్వాన్సు జన్మ మరియు సంగమ యుగం

అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలు పాత కల్పంలోని సంగమ సమయాన్ని పూర్తి చేసి, పరంధామానికి వాపస్ వెళ్లి, క్రొత్త కల్పంలోని సంగమ సమయంలో వచ్చి జన్మ తీసుకుంటారు. కానీ విశ్వనాటకంలోని విధి-విధానము అనుసారము వస్తూనే సతోప్రధాన కళలు తక్కువ కావడం ప్రారంభమైపోతుంది. అయితే ఈ విషయం వారికి అనుభవం కాదు. దీనికి సంబంధించి అవ్యక్త బాప్‌దాదా కూడా చాలా సార్లు చెప్పారు. సాకార బాబా కూడా మురళీలలో ఈ విధంగా చెప్పారు - "సంపూర్ణ సతోప్రధాన స్థితి శ్రీకృష్ణునికి మాత్రమే ఉంటుంది, నారాయణునికి కూడా ఉండదు. ఎందుకనగా నారాయణుని సతోప్రధానతలో 25-30 సంవత్సరాలు దిగే కళ అయిపోతుంది. కావున



శ్రీకృష్ణుని కళలు మరియు శ్రీనారాయణుని కళలకు తేడా వచ్చేస్తుంది. అడ్వాన్సు స్టేజ్ మరియు అడ్వాన్సు పార్టీ ఇరువురి జీవితంలో ఎక్కే కళ మరియు దిగే కళ రెండూ ఉంటాయి. కానీ అడ్వాన్సు పార్టీ వారి జీవితంలో దిగే కళ నామమాత్రంగా ఉంటుంది. ఎక్కే కళయే ఉంటుంది. అడ్వాన్సు జన్మ వారి జీవితంలో ఎక్కే కళ ప్రశ్నే ఉండదు. ఎందుకనగా వారికి ఎక్కేకళ ఉన్న సంగమ సమయం పూర్తయిపోతుంది. ఎందుకనగా పరమపిత పరమాత్మ పరంధామానికి వెళ్లిపోతారు, నూతన కల్పము ప్రారంభమై పోతుంది. క్రొత్త కల్పంలో ఆత్మ మరియు ప్రకృతి రెండూ దిగే కళలోనే ఉంటాయి. సత్యయుగము ఆదిలో జన్మ తీసుకునే అడ్వాన్స్ జన్మ ఆత్మల జీవితంలో దిగే కళ గతి చాలా నెమ్మదిగా ఉంటుంది ఎందుకనగా అక్కడ ఏ వికారాలూ ఉండవు.

కలియుగ అంత్యము మరియు సత్యయుగ ఆది అనగా సంగమయుగ స్థితి - వెనుకటి లెక్కాచారాలను పూర్తి చేసుకొని, క్రొత్త లెక్క ఖాతా ప్రారంభమవ్వడం అనగా స్వభావ సంస్కారాలు మారడం. లెక్కాచారాలను జ్ఞాన యోగాల ద్వారానైనా పూర్తి చేయాలి లేక శిక్షల ద్వారానైనా పూర్తి చేసుకోవాలి. కానీ స్వభావ-సంస్కారాలు ఇక్కడే పరివర్తనవ్వాలి. పరివర్తన అయిన స్వభావ సంస్కారములు అనగా రాగ-ద్వేషాలు, భయము-చింత, దు:ఖము-అశాంతి, ఈర్ష్య-ద్వేషము, ఇచ్ఛ-అకాంక్ష, అహంకారము-హీనత, శుభం-అశుభాల సందేహము మొదలైన వాటన్నింటి నుండి ముక్త స్థితి.

సంగమ సమయము రెండు కల్పాలలో అనగా పాత కల్పంలో కూడా ఉంటుంది, క్రొత్త కల్పంలో కూడా ఉంటుంది. కానీ పాత కల్పంలోని సంగమ సమయము సుమారు 100 సంవత్సరాలు ఉంటుంది. కొత్త కల్పములోని సంగమ సమయము 25-30

సంవత్సరాలు ఉంటుంది. పాత కల్పంలోని సంగమ సమయం చివర్లో అడ్వాన్సు స్టేజ్‌లోని ఆత్మలు మరియు అడ్వాన్సు పార్టీలోని ఆత్మలు ఉంటారు. క్రొత్త కల్పంలోని సంగమ సమయంలో అడ్వాన్సు పార్టీలోని ఆత్మలు మరియు అడ్వాన్సు జన్మ తీసుకున్న ఆత్మలు ఉంటారు. పాతకల్పంలోని సంగమ సమయంలో తమోప్రధానత తన చరమసీమను చేరుకుంటుంది అనగా నికృష్ట స్థితిలో ఉంటుంది. క్రొత్త కల్పంలోని సంగమ సమయంలో సతోప్రధానత చరమ సీమలో ఉంటుంది. అపవిత్రత చాలా నిమ్న స్థితిలో ఉంటుంది అనగా చాలా తక్కువగా ఉంటుంది, అనగా ఎవరైతే పాత కల్పంలోని అడ్వాన్సు పార్టీ ఆత్మలున్నారో, వారిలోని అపవిత్రత నామమాత్రంగా ఉంటుంది. అది పరంధామానికి వెళ్లే లోపుగానే సమాప్తమైపోతుంది.

దీనికి సంబంధించి ఆలోచించవలసిన విషయం ఏమనగా, ఆత్మ ఎప్పుడైతే పరంధామం నుండి వచ్చి జన్మ తీసుకుంటుందో, అప్పటి నుండే ఆత్మలోని సతోప్రధాన కళలు తగ్గడం ప్రారంభమవుతుంది. సంపూర్ణ సతోప్రధానుడని శ్రీకృష్ణుని మాత్రమే అంటారు. నారాయణునిగా అయ్యే వరకు గల 25-30 సంవత్సరాలలో తప్పకుండా సతోప్రధానత కొంత తగ్గిపోతుంది అని సాకార బాబా కూడా చెప్పారు. పాత కల్పంలోని సంగమ సమయంలో అడ్వాన్స్ పార్టీలోని ఆత్మలు ఎవరైతే ఉంటారో, వారిలో అపవిత్రత నామమాత్రంగానే ఉంటుంది. కానీ వారిలో బ్రహ్మచర్య ధారణ పూర్తిగా ఉంటుంది. వారిలో కామవికారం పట్ల ఏ ఆకర్షణా ఉండదు అనగా వారు దాని అనుభవం నుండి అతీతంగా ఉంటారు. పాత కల్పంలో ఎవరైతే అడ్వాన్సు స్టేజ్ ఆత్మలున్నారో వారిలో కామ వికారము యొక్క అనుభవము సంస్కార రూపంలో అయితే ఉంటుంది. కానీ వారు దానిని త్యాగం చేసి ఉంటారు. అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలలో అపవిత్రత అంశ మాత్రం



కూడా ఉండదు.

వర్తమాన పురుషోత్తమ సంగమ యుగము, కల్పంలో అన్నింటికన్నా ఉత్తమమైన సమయం. దీనిలో పరమపిత పరమాత్మ మనకు మూడులోకాల, మూడుకాలాల అనగా విశ్వనాటకంలోని ఆది-మధ్య-అంత్యాల జ్ఞానమునిచ్చి త్రికాలదర్శిగా తయారుచేశారు. ఈ జ్ఞాన దర్పణంలో మనము విశ్వనాటకాన్ని యదార్థంగా తెలుసుకొని దేహము, దేహ ప్రపంచము నుండి అతీతంగా ఉండి మన ఆత్మిక స్థితిలో స్థితమై పరమ శాంతిని, పరమ శక్తిని అనుభవం చేస్తాము. మన సూక్ష్మ స్వరూపం అనగా అవ్యక్త స్వరూపంలో స్థితమైన అవ్యక్త రూపధారి తండ్రితో పాటు విశ్వకళ్యాణ సేవను చేస్తూ పరమానందాన్ని అనుభవం చేస్తాము అంతేకాక విశ్వనాటకాన్ని యదార్థంగా తెలుసుకొని మన అకాల సింహాసనాధికారి స్థితిలో సాక్షీగా ఉండి ఈ ఆటను చూస్తాము మరియు ట్రస్టీగా ఉంటూ పాత్రను అభినయిస్తాము కనుక పరమ సుఖాన్ని అనుభవం చేస్తాము. ఈ పరమ సుఖము మూడు లోకాలలో, మూడు కాలాలలో ఎక్కడా అనుభవమవ్వదు. ఈ అనుభవాన్ని చేయడం మరియు చేయించడమే ఆత్మల అడ్వాన్సు స్థితి(స్టేజ్). ఈ స్టేజే అడ్వాన్సు పార్టీ వారికి మరియు అడ్వాన్సు జన్మకు అధారము. ఈ దర్పణంలో మనము ఎంతవరకు ఈ పరమ ప్రాప్తిని అనుభూతి చేస్తున్నాము మరియు ఇతరులకు చేయిస్తున్నాము? అని స్వయాన్ని చూసుకోవాలి. ఒకవేళ అనుభూతి చేయడం లేదు, చేయించడం లేదు అంటే దానికి కారణమేమిటో తెలుసుకొని ఆ కారణాన్ని నివారణ చేసి, ఈ పరమ-ప్రాప్తిని అనుభవం చేయండి మరియు చేయించండి. పరమపిత పరమాత్మ వరదానీ హస్తము మన శిరస్సు పైన ఉంది అంతేకాక వారి కళ్యాణమయమైన ఛత్రఛాయ మన పైన ఉంది. ఈ ముక్తి - జీవన్ముక్తుల సుఖము

దేవతలకు కూడా దుర్లభము. ఈ సుఖాన్ని అనుభవం చేయడం మరియు చేయించడమే ఈ సంగమయుగ జీవితానికి సఫలత.

(సాకార బాబా 18-08-2012, రివైజ్)

"ఎంతవరకు జీవించాలో అంతవరకు పురుషార్థం చేయాలి. పరీక్షా ఫలితాలు అయితే వినాశ సమయంలోనే వెలువడుతాయి. ఒకవైపు రిజల్టు వెలవడ్తుంది, రెండవ వైపు వినాశనం ప్రారంభమవుతుంది. అప్పుడు ఎటువంటి హాహాకారాలు జరుగుతాయో, ఆ విషయం అడగకండి. అందువలన వినాశనానికి ముందే, యుద్ధము జరగక ముందే తయారవ్వాలి..... ఎప్పుడైతే మన రాజధాని స్థాపన జరుగుతుందో అప్పుడు ఈ మొత్తం అంతా శుభ్రమవ్వాలి అని కూడా మీకు తెలుసు"..........

" పతితులందరూ సమాప్తమైపోవాలి, అందరూ తమ లెక్కాచారాలన్నీ చుక్తా చేసుకొని వాపస్ వెళ్లిపోవాలి. ఒక్కరు కూడా పతితులు లేనప్పుడే పావన ప్రపంచమని అంటారు. మీరు ఈ సమయంలో పావనంగా ఉన్నారు, కానీ మొత్తం ప్రపంచమంతా పావనంగా లేదు కదా! క్రొత్త ప్రపంచ శకము గురించి ఎవరైనా అడిగితే, మహారాజు-మహారాణి సింహాసనం పై కూర్చున్నప్పుడు నూతన శకము ప్రారంభమవుతుందని వారికి అర్థం చేయించండి................"

"బ్రాహ్మణులైన మనము క్రొత్తవారమే గానీ ప్రపంచము అనగా మొత్తం భూమి అంతా క్రొత్తదిగా లేదు. ఇప్పుడిది సంగమ యుగము. మొదటి రాకుమారీ - రాకుమారులు రాధా-కృష్ణులు. అయినా వారున్న సమయాన్ని సత్యయుగమని అనలేము. ఎప్పటివరకు లక్ష్మీనారాయణులు సింహాసనము పై కూర్చోరో, అప్పటివరకు ఏదో ఒక గొడవ జరుగుతూనే ఉంటుంది. ఇవన్నీ విచార సాగర మథనం చేసే విషయాలు......



సూర్యవంశ రాజుల శకము లక్ష్మీనారాయణులు సింహాసనం పై కూర్చున్నప్పటి నుండి ప్రారంభమవుతుంది.......... "

లక్ష్మీనారాయణులు సింహాసనం పై కూర్చున్నప్పుడు సూర్యవంశ రాజుల శకము ప్రారంభమవుతుంది. రాకుమారీ-రాకుమారుల పేరు మీద ఎప్పుడూ శకము ప్రారంభమవ్వదు. మధ్య సమయంలో రావడం, వెళ్లడం జరుగుతూ ఉంటుంది. ఛీ-ఛీ మనుష్యులు కూడా వెళ్లాలి. కొద్ది మంది అయినా మిగిలి ఉంటారు కదా! ఎవరైతే మిగిలి ఉంటారో, వారు కూడా వాపస్ వెళ్లాలి. దానికి సమయం పడుతుంది. ఈ విషయాలన్నీ ఎవరు అర్థం చేయిస్తున్నారు? జ్ఞానసాగరుడు కూడా అర్థం చేయిస్తారు, అలాగే బ్రహ్మపుత్ర జ్ఞాన-నది(బ్రహ్మబాబా) కూడా అర్థం చేయిస్తుంది. ఇరువురూ కలిసే అర్థం చేయిస్తారు..........

"డ్రామాలో పాత్రధారులందరి పాత్ర ఒకే విధంగా ఉండదు. దీనినే ఈశ్వరీయ కుదరత్ అని అంటారు. వాస్తవానికి డ్రామాలోని విధి అని అంటారు. ఎందుకనగా నేను డ్రామాను తయారు చేశాను అని బాబా ఎప్పుడూ చెప్పరు,....... ఈ డ్రామా చక్రము ఎలా తిరుగుతుందో కూడా ఇప్పుడు మీరు తెలుసుకున్నారు. ఆత్మ ఒక నక్షత్రము. ఇందులో చాలా పెద్ద పాత్ర ఉంది,...... పరమాత్మలో ఏదైతే జ్ఞానముందో అది ఇంకెవ్వరిలోనూ లేదు. పరమాత్మను జ్ఞానసాగరుడని అంటారు......."

" ద్వాపర యుగం నుండి భక్తిమార్గము ప్రారంభమవ్వడం వలన మళ్లీ అందరూ మందిరాలను నిర్మించడం ప్రారంభిస్తారు. లక్ష్మీనారాయణుల రాజధానిలో అయితే రాధా-కృష్ణుల మందిరము తయారవ్వదు. మందిరాలు భక్తిమార్గంలో తయారవుతాయి, కూలిపోతూ ఉంటాయి. సూర్య వంశీయుల మరియు చంద్ర

వంశీయుల సంపదను వైశ్య వంశీయులు, శూద్ర వంశీయులు అనుభవిస్తారు. లేకపోతే ఈ రాజ్యం ఎక్కడ నుండి వచ్చింది...... చాలా పెద్ద పెద్ద ఆస్తులు తగ్గుతూ-తగ్గుతూ చివరకు ఆస్తులే మిగలవు. పరస్పరము పంచుకుంటూ ఉంటారు."

ప్రశ్న:- వినాశనం తర్వాత క్రొత్త కల్పం ఆరంభమవుతుంది. కావున క్రొత్త కల్పం ఆరంభం నుండి, లక్ష్మీ నారాయణులు సింహాసనం పైన కూర్చునే సమయాన్ని స్వర్గం లేక సత్యయుగమని అంటారా? అనరా ? ఒకవేళ సత్యయుగం లేక స్వర్గమని అనకపోతే, స్వర్గం మరియు నరకం యొక్క సమయం సగం-సగం అనగా 2500-2500 సంవత్సరాలు నడుస్తుంది అని బాబా చెప్పిన లెక్క ఏ విధంగా పూర్తవుతుంది ?

జవాబు :- నూతన కల్ప ఆరంభము అనగా శ్రీకృష్ణుని జన్మతోనే సత్యయుగం అనగా స్వర్గం ప్రారంభమైపోతుంది. అడ్వాన్స్డ జన్మను తీసుకునేవారు సత్యయుగము అనగా స్వర్గంలో ఉన్నారని అంటారు. అడ్వాన్స్డ పార్టీలోని ఆత్మలకు అది క్రొత్త కల్పములోని సంగమ యుగముగా ఉంటుంది. ఉదాహరణానికి ఇప్పుడు బ్రాహ్మణులైన మనకు సంగమ యుగం మరియు పతిత-అజ్ఞానీ ఆత్మలకు అది కలియుగము.

ప్రశ్న:- సత్యయుగానికి మరియు సత్యయుగ రాజ్య పాలన జరిగే సమయానికి ఏదైనా వ్యత్యాసం ఉందా? లేక రెండూ ఒకటేనా ? ఒకవేళ వ్యత్యాసముంటే అది ఏమిటి ? ఒకవేళ వ్యత్యాసం లేకపోతే సత్యయుగం ఎప్పటి ప్రారంభమవుతుంది ? అనగా ఒకవేళ లక్ష్మీనారాయణులు సింహాసనం పైన కూర్చున్నప్పటి నుండి ప్రారంభమైతే సత్యయుగానికి 1250 సంవత్సరాలు పూర్తవుతాయా కల్పము 5000 సంవత్సరాలు ఉంటుందా లేక ఎంత సమయం ఉంటుంది?



జవాబు:- శకము ఆరంభము గురించి బాబా తన భావాన్ని తెలిపారు. శ్రీకృష్ణుని జన్మ నుండే సత్యయుగము లెక్క ప్రారంభమవుతుంది. అప్పుడే సత్యయుగానికి 1250 సంవత్సరాలు పూర్తవుతాయి మరియు త్రేతా యుగమును కలిపి 2500 సంవత్సరాలు పూర్తవుతాయి అనగా అర్ధకల్పంలో స్వర్గము పూర్తవుతుంది.

ప్రశ్న:- రాధా-కృష్ణులు జన్మ తీసుకున్న సమయం నుండి సింహాసనం మీద కూర్చునే సమయం వరకు మధ్యలో ఎవరెవరు ఉంటారు అనగా పాత ప్రపంచానికి చెందిన వారెవరు ఉంటారు. అనగా ఆ సమయంలో వికారాల అనుభవము చేసినవారు ఉంటారా లేక కేవలం వికారాల ద్వారా జన్మను తీసుకున్నవారే ఉంటారా ?

జవాబు :- ఆలోచించవలసిన విషయమేమంటే, వికారాల రుచి చూడడం వేరే మరియు వికారాలతో జన్మ తీసుకోవడం వేరే. భలే అడ్వాన్స్డ పార్టీ వారు వికారాలతోనే జన్మ తీసుకుంటారు కానీ వారు కామ వికారాన్ని రుచి చూడలేదు. కానీ ఎవరైతే వికారాల రుచి చూస్తారో, వారిని పాత ప్రపంచం వారని అంటారు. అందువలన శ్రీకృష్ణుని జన్మ నుండి సింహాసనం పైన కూర్చునే వరకు అడ్వాన్స్డ పార్టీ వారు మరియు అడ్వాన్స్డ జన్మ తీసుకున్న వారే ఉంటారు. ఎవరైతే కామ వికారాన్ని రుచి చూశారో అనగా వికారాలలోకి వెళ్లారో, అటువంటి ఏ ఆత్మ కూడా క్రొత్త కల్పము అనగా స్వర్గంలో అడుగు కూడా పెట్టలేదు. ఏ విధంగా దేవతలు పాదాన్ని పతిత ప్రపంచంలో మోపరో, అదే విధంగా పతిత ఆత్మల పాదాలు పావన ప్రపంచంలో పడలేవు. ఇది విశ్వ నాటకంలోని విధానము.

అడ్వాన్స్డ పార్టీ వారిని పతితులని అనరు ఎందుకనగా వారు పతిత కర్మలు చేయలేదు అనగా వారు వికారాలలోకి వెళ్లలేదు.

అందువలన వారు క్రొత్త ప్రపంచము అనగా సత్యయుగ సంగమ సమయంలోకి వెళ్లగలరు. కానీ ఎవరైతే వికారులుగా ఉంటారో, వారిని పతితులు అనగా పాపాత్మలు అని అంటారు. పతిత పాపాత్మలు క్రొత్త ప్రపంచంలోకి అనగా సత్యయుగంలోకి వచ్చే విధి విధానము లేదు.

ప్రశ్న:-లక్ష్మీనారాయణులు సింహాసనం పై కూర్చునే సమయంలో కూడా పాత ప్రపంచానికి చెందిన వారెవరైనా ఉంటారా, ఉండరా ? ఒకవేళ ఉండకపోతే లక్ష్మీనారాయణులను సింహాసము పైన ఎవరు కూర్చోబెడతారు ? ఒకవేళ ఉన్నట్లయితే బాబా చెప్పిన ఈ మహావాక్యాల భావమేమిటి ?

జవాబు :- ఇది ఆలోచించవలసిన విషయం. లక్ష్మీనారాయణులు సింహాసనము పై కూర్చునే సమయంలో పాత ప్రపంచములోని వారెవ్వరూ ఉండరు. లక్ష్మీనారాయణులను వారి తల్లిదండ్రులు సింహాసనం పై కూర్చోబెడతారు అని కూడా బాబా చెప్పారు. వారి తల్లిదండ్రులను పాత ప్రపంచానికి చెందినవారని అంటారా లేక క్రొత్త ప్రపంచానికి చెందిన వారని అంటారా! ఇది కూడా ఆలోచించదగిన విషయం. క్రొత్త ప్రపంచంలోని వారినైతే అడ్వాన్సు జన్మ తీసుకునే వారని అనగలము. వికారీ బీజము ద్వారా జన్మ తీసుకునే వారిని భలే వారు అడ్వాన్సు పార్టీ వారైనా క్రొత్త ప్రపంచానికి చెందిన వారని అనలేము.

ప్రశ్న:- బ్రాహ్మణులను సంపూర్ణ పవిత్రులని అనవచ్చా ? ఒకవేళ 'అనవచ్చు' అన్నట్లయితే ఏ విధంగా, ఒకవేళ 'అనరాదు' అన్నట్లయితే, బాబా చెప్పిన ఈ మహావాక్యాల భావమేమిటి ?

జవాబు :- బాబా అనేకసార్లు చెప్పారు - బ్రాహ్మణాత్మలు పవిత్రంగా అయ్యారు లేక అవుతున్నారు కానీ శరీరమైతే పతితంగానే ఉంది. అందువలన మిమ్ములను సంపూర్ణ పావనులని అనలేము. అలాగైతే



కలియుగంలో కూడా ఏ ఆత్మలైతే పరంధామం నుండి వస్తాయో, ఆ ఆత్మలు మొదట పావనంగా ఉంటాయి, తర్వాత పతితంగా అవుతాయి.

## రెండు కల్పాల సంగమ యుగాలలోని స్థితుల తులనాత్మక అధ్యయనం

| పాత కల్పములో | క్రొత్త కల్పములో |
|---|---|
| 1. జ్ఞానసాగరుడైన పరమాత్మ తండ్రి తోడు, వారి ఈశ్వరీయ జ్ఞానము ఉంటుంది. దీని ద్వారా ఆత్మకు పరమ శాంతి, పరమ శక్తి, పరమానందము మరియు పరమ సుఖాల అనుభూతి లభిస్తుంది. | 1. బ్రహ్మాబాబా శ్రీకృష్ణుని రూపంలో తోడు ఉంటాడు కానీ పరమాత్మ జ్ఞానము ఉండదు. భౌతిక సుఖాల ఆధిక్యం ఉంటుంది అయితే అతీంద్రియ సుఖం యొక్క జ్ఞానము గానీ, అనుభూతి గానీ ఉండదు. స్వాభావిక శాంత స్థితి ఉంటుంది. |
| 2. ఆత్మలకు ఎక్కే కళ లేక దిగే కళలు రెండూ ఉంటాయి. దిగే కళ ఉన్నా గానీ ఎక్కే కళ ప్రధానంగా ఉంటుంది. | 2. ఆత్మలు మరియు ప్రకృతి రెండూ దిగే కళలో ఉంటాయి. కానీ కళ యొక్క జ్ఞానము గానీ, అనుభూతి గానీ కూడా ఉండదు. |
| 3. సతోప్రధానత మరియు తమోప్రధానతలు చరమ స్థితిలో ఉంటాయి. | 3. సతోప్రధానత చరమ స్థితిలో ఉంటుంది. తమోప్రధానత నిమ్న స్థితిలో ఉంటుంది. |
| 4. అతివికారీ తమోప్రధాన ఆత్మలు, అడ్వాన్సు పార్టీ వారైన సతోప్రధాన ఆత్మలు మరియు అడ్వాన్సు స్టేజ్‌లో ఉండి సతోప్రధానంగా అయ్యేందుకు పురుషార్థం చేసే ఆత్మలు ఉంటారు. | 4. అడ్వాన్సు జన్మలు తీసుకునే సతోప్రధాన ఆత్మలు మరియు అడ్వాన్సు పార్టీలోని ఆత్మలు ఉంటారు. |

| పాత కల్పములో | క్రొత్త కల్పములో |
|---|---|
| 5. అతితమోప్రధాన ప్రకృతి మరియు అతిసతో ప్రధానమైన ప్రకృతి రెండిటి కలయిక. | 5. సంపూర్ణ సతోప్రధానమైన ప్రకృతి ఉంటుంది. కాని దిగే కళలో ఉంటుంది. |
| 6. స్థాపన మరియు వినాశనం అనగా విశ్వ పరివర్తన జ్ఞానం, పరస్పర వ్యవహారాలలో ప్రేమ మరియు ద్వేషాల సంగమం అనగా కొంతమంది ఆత్మలలో ద్వేష భావం, కొంతమందిలో ప్రేమ ఉంటుంది. | 6. ఈ విధమైన జ్ఞానం ఏదీ ఉండదు. కేవలం జ్ఞానం, సర్వ ఆత్మలలో పరస్పరం ప్రేమ పూర్ణమైన వ్యవహారం ఉంటుంది. |
| 7. సమయం సుమారు 100 సంవత్సరాలు. | 7. సమయం సుమారు 25-30 సంవత్సరాలు. |

## అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు స్టేజ్, అడ్వాన్సు జన్మ మరియు ఎక్కే కళ, దిగే కళల సంగమము

తండ్రి ఈ సృష్టి చక్రంలోని అన్ని రహస్యాలను కల్పం యొక్క సంగమ యుగంలో వచ్చి అర్థం చేయిస్తారు. ఇప్పుడు మన 84 జన్మలు పూర్తి అయిపోయాయని, ఇప్పుడు మనం సంగమ యుగంలో ఉన్నామని మీకు తెలుసు. ఇది మనోహరమైన సంగమ యుగము. పైకి ఎక్కేది (ఉన్నతమయ్యేది) ఈ ఒక్క యుగంలోనే. ఇది పైకి వెళ్లడానికి ఒక లిఫ్టు వంటిది. కానీ ఎప్పటివరకు పవిత్రులుగా అవ్వరో, స్వదర్శన చక్రధారులుగా అవ్వరో, తండ్రిని స్మృతి చేయరో, అప్పటివరకు ఈ లిఫ్టు పైన కూర్చోలేరు.

(సాకార బాబా, 04-09-2012 రివైజ్)



ఎక్కే కళ కోసం రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి జ్ఞాన ధారణ, రెండు తండ్రి స్మృతి మరియు శ్రేష్ఠ కర్మలు. అడ్వాన్సు పార్టీ వారిలో జ్ఞానము జాగృతం కాకపోయినా వారు ఈశ్వరీయ కార్యంలో సహయోగులుగా ఉన్నారు. ఎందుకనగా వారు సేవ చేసే సంస్కారాన్ని తీసుకెళ్లారు. అందువలన నూతన విశ్వ నవ నిర్మాణం చేయు సేవలో తమ మనసు-బుద్ధిని లగ్నము చేస్తారు. అందువలన వారి ద్వారా పాత లేక క్రొత్త రెండు కల్పాల సంగమంలో శ్రేష్ఠ కర్మలే జరుగుతాయి. అవ్యక్త బాప్‌దాదా కూడా వారిని వతనంలోనికి పిలిచి సేవ కోసం ప్రేరేపిస్తూ ఉంటారు. అందువలన క్రొత్త కల్పంలో కూడా వారికి ఎక్కే కళయే ఉంటుంది. ఎందుకనగా వారు ఇప్పుడు పరంధామానికి వెళ్ళాలి, మళ్లీ రావాలి. అందువలన వారి దిగే కళ పాత్ర పరంధామము నుండి వచ్చాక ప్రారంభమవుతుంది. కొత్త కల్పంలో, ఎక్కడైతే అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలు పరంధామం నుండి వచ్చి, దిగే కళలో ఉంటారో, అక్కడే అడ్వాన్సు పార్టీ ఆత్మలు ఎక్కే కళలో ఉంటారు. అందుకే వారి సమయం కూడా సంగమ యుగమే. భలే కొత్త కల్పం ప్రారంభమవుతూనే బ్రహ్మాబాబా మరియు శివబాబా పరంధామానికి వెళ్ళిపోతారు అయితే అడ్వాన్సు పార్టీ ఆత్మలు విశ్వ నవ నిర్మాణ కార్యంలో ఉండనే ఉంటారు. విశ్వ-నాటకం నియమానుసారంగా ఏ ఆత్మలైతే సంగమ యుగంలో ఉన్నారో, వారు ఎక్కే కళలోనే ఉంటారు. వాస్తవంగా ఆలోచించినట్లయితే, ఏ ఆత్మలైతే పరంధామానికి వెళ్ళి వచ్చారో, వారి కోసం సంగమ యుగం కాదు కానీ అడ్వాన్సు పార్టీ వారి కోసము అది సంగమ యుగము. ఉదాహరణానికి ఇప్పుడు పాత కల్పంలో ఎవరైతే బ్రహ్మాకుమారీ-కుమారులుగా అవుతారో వారి కోసం ఇది సంగమ యుగము. ఎవరైతే బి.కె.లుగా అవ్వరో, వారు కలియుగంలో ఉన్నారు.

## అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు స్టేజ్, అడ్వాన్సు జన్మ మరియు పరమాత్మ

## అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు స్టేజ్, అడ్వాన్సు జన్మ మరియు అవ్యక్త బాప్‌దాదా

అడ్వాన్సు పార్టీ వారికి పరమాత్మ మరియు అవ్యక్త బాప్‌దాదాల తోడు మరియు సహయోగం అప్రత్యక్ష రూపంలో ఉండనే ఉంటుంది. కానీ ఎప్పుడైతే బాప్‌దాదా వారిని వతనంలో ఇమర్జ్ చేస్తారో, అప్పుడు వారి తోడు ప్రత్యక్షంగా కూడా అనుభవం అవుతుంది. అందువలన వారికి ఎక్కే కళ ఉంటుంది. కానీ ఎప్పుడైతే వారు క్రొత్త కల్పంలోకి ప్రవేశిస్తారో, అప్పుడు పరమాత్మ మరియు అవ్యక్త బాప్‌దాదాల తోడు మరియు సహయోగం పూర్తయిపోతుంది. ఎందుకనగా పరమాత్మ పరంధామంలో ఉంటారు మరియు ప్రజాపిత బ్రహ్మాబాబా శ్రీ కృష్ణునిగా జన్మ తీసుకొని సాకారంలోని వారి జతలో ఉంటారు. కానీ వారి సహాయం లభించడం గానీ, వారి తోడు గానీ అనుభవం అవ్వదు. స్వాభావికంగా తోడుగా ఉంటారు. సత్యయుగం - త్రేతాయుగంలోని ప్రాలబ్ధాన్ని సంగమ యుగంలోనే ఆత్మలు తయారు చేసుకొని వెళ్తారు. అక్కడ వారు ఏ పురుషార్థమూ చేయనవసరం లేదు. అంతేకాక ఎవ్వరూ ఎవ్వరికీ సహాయం చేయరు. అలాగే ఎవ్వరికీ ఎవరి సహాయమైనా అవసరం ఉందని అనుభవమవ్వదు. అందరూ స్వతంత్రులుగా ఉంటారు. సంగమ యుగంలోని లెక్క ఖాతాలను అనుసరించి ఒకరు మరొకరి వద్ద జన్మ తీసుకుంటూ ఉంటారు.

అడ్వాన్సు పార్టీ వారికి అవ్యక్త బాప్‌దాదాగారి జ్ఞానం ఎమర్జ్ అవ్వదు. కానీ బాప్‌దాదాకు వారి గురించి తెలుసు కనుక బాప్‌దాదా వారికి కూడా శక్తిని ఇస్తూ ఉంటారు, ప్రేరణను కూడా ఇస్తారు అంతేకాక వతనంలో కూడా ఎమర్జ్ చేసి వారిలో శక్తి కూడా నింపుతారు. వారికి సంగమ యుగంలోని కర్తవ్యమును పూర్తి చేసేందుకు ప్రేరణ కూడా ఇస్తారు. వారికి సంగమయుగ బ్రాహ్మణ జీవితం అనగా అడ్వాన్సు స్టేజ్‌ను అనుభవం చేయిస్తారు. దాని ద్వారా వారు బ్రాహ్మణ జీవిత మహానతను అనుభవం చేస్తారు.



అడ్వాన్సు పార్టీ వారు అడ్వాన్సు స్టేజ్ వారికి మరియు అడ్వాన్సు జన్మ తీసుకునేవారికి మధ్య ఒక వారధి వంటి వారు. అందువలన వారు రెండు వైపులా కర్తవ్యాలను చేయవలసి ఉంటుంది వారికి రెండు వైపులా సూక్ష్మంగా అనుభూతి అవుతుంది.

ఆత్మ ఏ సూక్ష్మ శరీరంలో ఉందో, దాని స్వభావ సంస్కారాలే ఆత్మలో ఎమర్జ్ అవుతాయి. అందువలన సూక్ష్మ వతనంలో గానీ, స్థూల వతనంలో గానీ, ఏ ఆత్మనైనా పిలిచినట్లయితే, ఇప్పుడు ఎక్కడైతే కొత్త జన్మ తీసుకుందో, ఆ స్వభావ సంస్కారాలు ఎమర్జ్(ప్రత్యక్షం) అవుతాయి. అందువలన ఏ ఆత్మలు బ్రాహ్మణ జీవితం నుండి, అడ్వాన్స్ పార్టీలోకి వెళ్తారో వారిలో ఇక్కడి జ్ఞానం మర్జ్(గుప్తం) అయిపోతుంది. కానీ బాబా వారిని వతనంలోనికి పిలిచినప్పుడు, బాబా శక్తి ద్వారా వారు తమ పూర్వ రూపంలో ఎమర్జ్ అవుతారు. అందువలన వారిలో బ్రాహ్మణ జీవితం యొక్క స్వభావ సంస్కారాలు ఎమర్జ్ అయిపోతాయి.

మధ్య-మధ్యలో బాబా మమ్ములను వతనంలోకి పిలుస్తారు. మేము సంగమ యుగ బ్రాహ్మణ జీవితం యొక్క రూపంలో కలుస్తాము. అంతేకాక పరస్పరంలో ఇచ్చి, పుచ్చుకుంటాము. బాబా తమ ఆసనం పై కూర్చుని నవ్వుతున్నారు. ఈ ఆత్మిక సంభాషణను వింటున్నారు,......... మమ్మా అన్నారు - బాబా మేము ఎక్కడ ఉన్నామో మీరే వినిపించండి అని అన్నప్పుడు బాబా ఇలా అన్నారు - ఇది గుప్తంగా ఉంచడమే ఇప్పటికి సరియైనది. ముందు ముందు మీకు టచింగ్ అవుతూ ఉంటుంది.

(గుల్జార్ దాదీ ద్వారా అవ్యక్తబాప్‌దాదా సందేశం, 23-06-1992)

(సాకార బాబా 19-05-2012 రివైజ్)

<u>అడ్వాన్సు స్టేజ్ :-</u> అడ్వాన్సు స్టేజ్ వారికి పరమాత్మ ద్వారా ఇవ్వబడిన సృష్టిచక్ర జ్ఞానము ఇమర్జ్(ప్రత్యక్ష) రూపంలో ఉంటుంది. వారికి పరమాత్మ మరియు అవ్యక్త బాప్‌దాదా ఇరువురి సహయోగం లభిస్తుంది. ఈ సహయోగం ఆధారంగానే వారు తమోప్రధానుల నుండి సతోప్రధానులుగా అవుతారు. అంతేకాక అడ్వాన్సు పార్టీలోకి వెళ్తారు లేక క్రొత్త కల్పంలోకి వెళ్లి అడ్వాన్సు జన్మ తీసుకుంటారు. అడ్వాన్సు స్టేజ్ వారికి పరమాత్మ మరియు అవ్యక్త బాప్‌దాదాల సహాయం గురించిన జ్ఞానము కూడా ఉంటుంది, వారి అనుభవం కూడా ఉంటుంది. అడ్వాన్సు స్టేజ్ వారు బాప్‌దాదా ఆదేశానుసారంగా అడ్వాన్సు పార్టీ వారికి కూడా యోగం ద్వారా సహయోగమిస్తారు. దీని ద్వారా వారికి తమ కర్తవ్యాన్ని పూర్తి చేయడంలో సహాయం లభిస్తుంది.

అడ్వాన్సు స్టేజ్ వారికి పరమాత్మ మరియు అవ్యక్తబాప్‌దాదాల సహాయము దొరుకుతూనే ఉంటుంది. కానీ వారు తమ యోగబలం ద్వారా కూడా పరమాత్మ మరియు అవ్యక్త బాప్‌దాదాల సహాయాన్ని తీసుకోగలరు. అడ్వాన్సు స్టేజ్ వారే ఈ జ్ఞానాన్ని ప్రచారము చేస్తారు. ఆత్మలు బ్రాహ్మణులుగా తయ్యారవ్వడంలో సహయోగం చేస్తారు. జ్ఞాన ధనమును గురించిన యదార్థమైన నషా అడ్వాన్సు స్టేజ్ వారికే ఉంటుంది. ఈ సహయోగమును తీసుకొని సర్వ ఆత్మలకు ఇచ్చే విధి - విధానం గురించి కూడా బాబా అనేకసార్లు మురళీలలో తెలిపారు. యదార్థమైన అతీంద్రియ సుఖము అనగా ఆనందానుభూతి అడ్వాన్సు స్టేజ్ వారికే జరుగుతుంది. అడ్వాన్సు స్టేజ్ వారే మూడులోకాలు మరియు మూడుకాలాల గురించి తెలుసుకుంటారు. అందువలన వారే త్రికాలదర్శులుగా, మాస్టర్



జ్ఞానసాగరులుగా అవుతారు.

"మీరు కూడా అంతిమంలో ఫరిస్తాలుగా అయిపోతారు. బ్రాహ్మణులైన మీరు ఇక్కడే పవిత్రంగా అవ్వాలి. తర్వాత మరలా వెళ్లి పవిత్ర ప్రపంచంలో జన్మ తీసుకుంటారు....... జ్ఞానము - భక్తి - వైరాగ్యము అని పాడుతూ కూడా ఉంటారు. భక్తి పూర్తి అయిన తర్వాతనే బాబా మొత్తం పాత ప్రపంచముతో మనకు వైరాగ్యం కలిగిస్తారు. ఎందుకనగా ఇప్పుడు ఈ పతిత ప్రపంచం వినాశనము కానున్నది. అందువలన దేహ సహితంగా, దేహ సర్వ సంబంధాలను మరచి ఒక్క తండ్రిని మాత్రమే స్మృతి చేయాలి."

<u>అడ్వాన్సు జన్మ :-</u>

(అవ్యక్త బాప్‌దాదా సందేశం, 25-08-2010, గుల్జార్‌దాదీ ద్వారా) - అడ్వాన్సు జన్మలో పరమాత్మ లేక అవ్యక్త బాప్‌దాదాగారి జ్ఞానమూ ఉండదు, ఆ సమయంలో వారికి పాత్ర కూడా ఉండదు. అందువలన వారి సహాయం గురించిన ప్రశ్నే తలెత్తదు. అడ్వాన్సు జన్మ తీసుకున్న ఆత్మలు పరమాత్మ సహాయం అవసరమని కూడా అనుభవం చేయరు. అక్కడ వారు తాము సంగమ యుగంలో తయారు చేసుకున్న ప్రాలబ్ధ సుఖాన్ని అనుభవిస్తూ ఉంటారు. ఆ సమయంలో పరమపిత పరమాత్మ శివబాబా మరియు బ్రహ్మాబాబా ఇరువురూ పరంధామానికి వెళ్లిపోతారు. అవ్యక్త బాప్‌దాదా పాత్ర కూడా పూర్తి అయిపోతుంది. మళ్లీ సాకార బాబా పరంధామం నుండి వచ్చి, క్రొత్త కల్పంలో అడ్వాన్సు జన్మ తీసుకుంటారు. వారితో పాటు సత్యయుగంలోని ప్రథమ జన సంఖ్య అనగా 9 లక్షల 16 వేల 108 మంది ఆత్మలు కూడా అడ్వాన్సు జన్మ తీసుకుంటాయి. కానీ వారికి సంగమ యుగంలోని పరస్పర సంబంధాల గురించి పరిచయ జ్ఞానం ఏదీ ఉండదు. బ్రహ్మాబాబా రాజు రూపంలో

వారి జతలో ఉంటారు అనగా రాజు-ప్రజల సంబంధముంటుంది. సంగమ యుగంలో నిభాయించిన సంబంధాల కారణంగా, ప్రేమ మరియు ఆకర్షణ కూడా ఉంటుంది. కానీ యథార్థమైన జ్ఞానం ఉండదు.

దాదీ అన్నారు - ఇప్పుడు మన సంబంధీకులు ఎవరైతే ఉన్నారో, వారికి బాబా కొద్ది కొద్దిగా టచింగ్ ఇచ్చారు. కనుక వారు కూడా మనలను తెలుసుకోసాగారు - వీరు మన వద్దకు ఎలా వచ్చారు? వారికి ఇప్పుడు వీరు ఎవరు? అనే ప్రశ్న తలెత్తింది. అమృతవేళలో 4 గంటలకు వతనంలోకి వెళ్లినప్పుడు వారు నిద్రపోతూ ఉన్నందున వారికి తెలియదు. ఇప్పుడిప్పుడే కొద్ది కొద్దిగా వీరెవరో విశేష ఆత్మలు, సాధారణ ఆత్మలు కాదు అని తెలుసుకోసాగారు.

(అవ్యక్త బాప్‌దాదా సందేశం, 25-08-2010, గుల్జార్‌దాదీ ద్వారా)

1. దాదీ అన్నారు - విశేష సేవాధారులు ఎవరైతే సంగమయుగ సంబంధంతో వెళ్లారో, వారు సేవ ద్వారా జన్మ తీసుకున్నారు. కావున వారి తల్లిదండ్రులు వీరు అలౌకికమైన వారని ఇప్పుడు తెలుసుకుంటున్నారు...... ఇప్పుడు వారికి అనుభవం కూడా అవుతుంది. మరలా బాబా అన్నారు - నెమ్మది నెమ్మదిగా ఈ ప్రత్యక్షత జరుగుతుంది. అది ఎలా అంటే, ఈ జన్మ తీసుకున్న వీరందరూ ఏదో ఒక విశేష కార్యం చేసేందుకే జన్మ తీసుకున్నారని తెలుస్తుంది(అది ఎప్పుడు జరుగుతుంది). ఎప్పుడైతే వారికి అడ్వాన్సు స్టేజ్ వారి ద్వారా జ్ఞాన సందేశం లభిస్తుందో అప్పుడు అనుభవమవుతుంది.

2. బాబా అన్నారు - ఇప్పుడు సేవాధారీ పిల్లలెవరైతే వెళ్లారో, వారికి వీరు ముందు జన్మలో బ్రహ్మాకుమారీ - కుమారులుగా ఉండి ఇప్పుడు జన్మ తీసుకున్నారనే ప్రత్యక్షత జరగలేదు. కానీ వీరు



సాధారణమైనవారు కాదని మాత్రం అర్థం చేసుకుంటున్నారు...... ఎవరో మహాత్ములు మా ఇంటిలోకి వచ్చారని భావిస్తారు. అటువంటి అనుభవం వారి సంబంధీకులకు అవుతున్నది........ వీరి సంబంధీకులు ఎవరైనా విశేషమైన సందర్భాలలో ఏదో ఒక కార్యార్థం కలుస్తూ ఉంటారు(అప్పుడు అడ్వాన్సు పార్టీ వారైన పిల్లలు కూడా వారితో పాటు వచ్చి పరస్పరం కలుస్తారు).

(అవ్యక్త బాప్‌దాదా సందేశం, 24-06-2010, గుల్జార్‌దాదీ)

దాదీలు ఎవరైతే అడ్వాన్సు పార్టీలోకి వెళ్లారో వారు ఇలా అన్నారు - అమృతవేళ 4 గంటలకు బాబా మా కోసం సమయాన్ని నిర్ణయించారు..... మమ్మా - తీవ్ర పురుషార్థీ భవ, ధృఢ సంకల్ప భవ అని వరదానం ఇస్తూ ఉంది. ఇప్పుడు సాధారణ సంకల్పాలను చేసే సమయం గడిచిపోయింది. ఇప్పుడు మేము కూడా ఇక్కడ ఉంటూ అడ్వాన్సు పార్టీ పాత్రను అభినయిస్తున్నా అడ్వాన్సు గ్రూపులో ఉన్న మీతో కూడా ఇదే చెప్తాము - మీరు బాబా జతలో ముక్తి - జీవన్ముక్తుల ద్వారాన్ని తెరవాలి. మీ కార్యాన్ని ధృఢ సంకల్పముతో చేయండి.

(అవ్యక్త బాప్‌దాదా సందేశం, 25-08-12, గుల్జార్‌దాదీ)

నేను బాబా దగ్గరకు వెళ్ళినప్పుడు ఏమి చూశానంటే, ఆది నుండి ఉన్న మన దాదీలు ఎవరైతే అడ్వాన్సు పార్టీలోకి వెళ్లారో, పాతవారైన ఆ దాదీలందరూ బాబా వద్ద కూర్చుని ఉన్నారు. అక్కడ ఆత్మిక సంభాషణ నడుస్తూ ఉంది. బాబా కూడా వారితో ఆత్మిక సంభాషణ చేస్తూ ఉన్నారు. ఇప్పుడు మేము ఏమి చేయాలి ? అని అంటున్నారు. బాబా అంటున్నారు - సేవ అయితే అందరూ చేస్తూనే ఉన్నారు కానీ సేవతో పాటు ఇప్పుడు మీరు " మేము మా రాజ్యాన్ని తప్పక తీసుకు రావాలి అని లక్ష్యం ఉంచుకోండి. "

బాబా అన్నారు - ఈ ప్రపంచంలోని దు:ఖమును పరివర్తన చేసి సుఖమయంగా చేయాలి. ఎందుకనగా మీరైతే ఇక్కడ ఆనందంగా కూర్చున్నారు. కానీ ప్రపంచంలోనివారు లోపల నుండి ఎంతో దు:ఖీలుగా ఉన్నారు. అయితే మీకు ఇప్పుడు, వీరిని దు:ఖం నుండి విడిపించాలని అంతగా అనిపించడం లేదు. ఇప్పుడు ఎవరైతే మా అన్నయ్యలు, అక్కయ్యలు దు:ఖీలుగా ఉన్నారో వారిని సుఖ ప్రపంచంలోకి తీసుకెళ్లాలి లేక ముక్తిలోకి తీసుకెళ్లాలని ఆంతరికంలో తీసుకురండి.

**(సాకార బాబా 19-05-2012 రివైజ్)**

బ్రాహ్మణులు, దేవతలు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు మళ్లీ బ్రాహ్మణులు - ఈ చక్రము తిరుగుతూనే ఉంటుంది. తండ్రియే వచ్చి ఈ సృష్టి చక్ర రహస్యాన్ని అర్థం చేయిస్తారు. ఇది మనుష్య సృష్టి. సూక్ష్మ వతనంలో ఫరిస్తాలు ఉన్నారు. అక్కడ వృక్షమేదీ ఉండదు. ఈ మనుష్య సృష్టి రూపీ వృక్షం ఇక్కడే ఉంది. ఆ సూక్ష్మవతనవాసిగా అవ్యక్త బ్రహ్మ ఉన్నారు. నేను ఇతడిని అవ్యక్త ఫరిస్తాగా తయారు చేసేందుకు ఈ వ్యక్తునిలో(సాకార బ్రహ్మలో) ప్రవేశిస్తాను. మీరు కూడా అంతిమంలో ఫరిస్తాలుగా అయిపోతారు.

**(అవ్యక్త బాప్‌దాదా 30-06-1974) :-**

" వ్యక్త శరీరంలో స్వయం గురించి, పిల్లల గురించి, విశ్వం గురించి ఈ మూడింటిలో సమయం ఇవ్వవలసి ఉంటుంది. వ్యక్త శరీరధారిగా అవ్వడం వలన వ్యక్త సాధనాల ఆధారంతో సేవ చేయవలసి ఉంటుంది. కానీ అవ్యక్త రూపంలో స్వయం పట్ల కూడా సాధనాలను ఆధారంగా తీసుకునే అవసరముండదు. కనుక సంపూర్ణంగా అవ్వడం వలన ఒకటేమో - సంపూర్ణత వలన వచ్చిన తీవ్ర గతి ఉంది, రెండవది - స్వయం కోసం సమయం లేక శక్తులను



ఉపయోగించకపోవడం వలన సేవలో తీవ్రగతి ఉంది, మూడవది వినాశీ సాధనాల ఆధారం లేకపోవడం వలన సంకల్పాల గతి కూడా తీవ్రంగా ఉంది. సంకల్పం ద్వారా ఎక్కడికైనా చేరుకోవడం, వినాశీ శరీరం ద్వారా ఎక్కడికైనా చేరుకోవడం - ఈ రెండిటిలో సమయము మరియు శక్తులను ఉపయోగించడంలో ఎంతో తేడా ఉంటుంది. అదే విధంగా వ్యక్తము మరియు అవ్యక్తము రెండిటి గతిలో కూడా చాలా తేడా ఉంటుంది.

**అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు జన్మ, అడ్వాన్సు స్టేజ్ మరియు శివబాబా**

**అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు జన్మ, అడ్వాన్సు స్టేజ్ మరియు బ్రహ్మబాబా**

**(సాకారబాబా, 01-08-2012, రివైజ్)**

శివబాబా జ్ఞానసాగరులు, నూతన ప్రపంచ రచయిత. వారు పాత ప్రపంచాన్ని క్రొత్తగా తయారుచేసేందుకు, అడ్వాన్సుగా వచ్చి బ్రహ్మ తనువులో ప్రవేశించి జ్ఞానమునిస్తారు. కాని వారు అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు జన్మ, అడ్వాన్సు స్టేజ్‌లోకి రారు. శివబాబా రావడంతోనే కొత్త ప్రపంచం అనగా అడ్వాన్సుగా విశ్వ నవనిర్మాణ కార్యం ప్రారంభమవుతుంది.

బ్రహ్మబాబా అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు జన్మ, అడ్వాన్సు స్టేజ్ మూడింటిలో అగ్రగణ్యులు. బ్రహ్మబాబా శివబాబా శ్రీమతమును అనుసరించి, అడ్వాన్సుగా తమ తనువు-మనసు-ధన-జనులను యజ్ఞ సేవలో సమర్పించాడు. అంతేకాక పురుషార్థము చేసి తన అడ్వాన్సు స్టేజ్‌ను తయారు చేసుకున్నారు మరియు అందరినీ అడ్వాన్సులోకి తీసుకెళ్లేందుకు, అడ్వాన్సుగా వెళ్ళి సూక్ష్మవతనంలో కూర్చున్నాడు. అంతేకాక అందరినీ అడ్వాన్సుగా వచ్చేందుకు ఆహ్వానిస్తున్నాడు.

అడ్వాన్సు పార్టీ మరియు అడ్వాన్సు స్టేజ్ వారి అంటు శూద్రుల నుండి కట్టబడుతుంది. ఆ అంటును పరమపిత పరమాత్మయే కడ్తారు అనగా వారు శూద్రుల దగ్గరే జన్మ తీసుకుంటారు. పరమాత్మ శూద్రులను బ్రాహ్మణులుగా తయారుచేసి, వారికి జ్ఞానమునిచ్చి, వారి గుణాలను, ధర్మాన్ని మరియు సంస్కారాలను పరివర్తన చేస్తారు. అడ్వాన్సు జన్మను తీసుకునే వారి అంటు అడ్వాన్సు పార్టీ ద్వారా కట్టబడ్తుంది. ఎందుకనగా వారు అడ్వాన్సు పార్టీ వారి వద్ద లేక వారి సాన్నిధ్యంలో జన్మ తీసుకుంటారు. అందువలన అడ్వాన్సు పార్టీ వారి ద్వారానే అడ్వాన్సు జన్మ తీసుకునే వారి జన్మ, గుణాలు, ధర్మము మరియు సంస్కారాల అంటు కట్టబడ్తుంది. శివబాబా ఈ అంటు గురించి ఏదైతే రహస్యాన్ని వినిపించారో అది అన్ని విషయాలకు వర్తిస్తుంది. ఎందుకంటే విశ్వ చక్రంలోని ప్రతీ ఘటన చక్రం వలె నడుస్తుంది. అందువలన కొత్త ఘటన పాత ఘటన పై ఆధారపడి ఉంటుంది అనగా పాత ఘటనయే కొత్త ఘటనకు జన్మనిస్తుంది.

" ఇది చాలా పెద్ద నిగూఢమైన అర్థం చేసుకోవలసిన రహస్యము. ఇతని ద్వారా ఆ నిరాకార పరమాత్మ రచనను రచిస్తారు. సరస్వతి ద్వారా దత్తత తీసుకోరు. ఇది చాలా గొప్ప అర్థం చేసుకోవాల్సిన విషయం. పతిత పావనుడైన తండ్రి వచ్చి, బ్రహ్మ తనువు ద్వారా ఆత్మలతో మాట్లాడ్తారు. అందువలన ఇతని పేరు ప్రజాపిత. ప్రజాపిత బ్రహ్మ ద్వారా ప్రజలను రచిస్తారు. ఎటువంటి ప్రజలు? తప్పకుండా కొత్త ప్రజలనే రచిస్తారు. అపవిత్రంగా ఉన్న ఆత్మను పావనంగా తయారు చేస్తారు. "

**(అవ్యక్త బాప్‌దాదా, 24-06-2012, గుల్జార్‌దాదీ ద్వారా సందేశం)**

మమ్మా అన్నారు - చూడండి, బాబాకు తమ పిల్లలందరి పట్ల ఒక ఆశ ఉంది. అదేమంటే నా పిల్లలు ఒక్కొక్కరు నా సమానంగా, సంపూర్ణంగా అవ్వాలి. ఒక్కొక్క పుత్రుడు విజయీ రత్నముగా



అయిపోవాలి, కొంచెం కూడా మాయ యుద్ధం చేయరాదు. ఆ విధంగా బాబా, ప్రతి పుత్రుని మహావీరునిగా చూడాలని అనుకుంటున్నారు.

**(అవ్యక్త బాప్‌దాదా, 15-09-1974)**

" పురుషార్థంలో ఎవరిని అనుసరిస్తారు? సాకారంలో పురుషార్థం ఏ విధంగా చేయాలి మరియు పురుషార్థమని దేనిని అనబడుతుంది. ముందు అయితే పురుషార్థం యొక్క సింబల్ (గుర్తు) సాకార బ్రహ్మబాబాను చూస్తూ అందరూ ముందుకు వెళ్ళేవారు. కాని ఈ సమయంలో సాకారంలో సింబల్‌గా ఎవరున్నారు ? మహారథులు. మహారథులకు అటువంటి పురుషార్థం నడుస్తున్నదా, వారిని చూసి అన్య ఆత్మల పురుషార్థం కూడా సింపుల్ అయిపోవాలి. "

**(అవ్యక్త బాప్‌దాదా, 27-12-1974)**

ఏ బ్రాహ్మణ పిల్లలైతే ఈ 'యోగి భవ' మరియు 'పవిత్ర భవ' యొక్క ప్రాక్టికల్ కోర్సును సమాప్తం చేయరో, బాప్‌దాదా లేక డ్రామా కూడా వారిని ఫస్ట్ క్లాసులోకి రానివ్వరు. ఫస్టు క్లాసు అనగా వారు సత్యయుగము ఆదిలోకి రాలేరు. ఫస్టుక్లాసులోకి వచ్చేందుకు ఈ ముఖ్యమైన రెండు వరదానాలు(పవిత్రభవ, యోగీభవ) ప్రాక్టికల్ రూపంలో(ఆచరణలో) ఉండాలి. విస్మృతి లేక అపవిత్రత అనగా ఏమిటో తెలియనివారిగా ఉండాలి."

**(అవ్యక్త బాప్‌దాదా, 15-09-1974)**

ఇప్పుడు స్థూల కార్య వ్యవహారాల నుండి కూడా అతీతమవుతూ పోతారు. సైగల ద్వారా విన్నారు, ఆదేశం ఇచ్చారు వెంటనే మళ్లీ అవ్యక్త వతనంలోకి వెళ్లిపోయారు. ఏ విధంగా సాకారంలో చూశారో, అనుభవం చేశారో...... ఇప్పుడు బాధ్యతలైతే ఇంకా పెరుగుతాయి, తక్కువ కావు. సేవ పెరుగుతుంది. విశ్వంలోని అన్ని

రకాల ఆత్మలు ఉద్ధారమయ్యే గాయనం కూడా శాస్త్రాలలో ఉంది కదా!. కావున లైట్‌హౌస్ వలె నలువైపులా సేవ చేస్తూ ఉంటారు."

(సాకార బాబా, 09-05-2012, రివైజ్)

మీకు మొట్టమొదట, " మమ్ములను దు:ఖ ప్రపంచం నండి ఇంటికి తీసుకెళ్లేందుకు తండ్రి వచ్చి ఉన్నారు" అను నిశ్చయం ఉండాలి. సత్యయుగంలో అయితే తండ్రి రానే రారు. ఇప్పుడు వచ్చి, ఈ కిటికీల ద్వారా మిమ్ములను చూస్తారు. ఇతని ఆత్మ కూడా ఈ కిటికీల నుండే చూస్తుంది. ఇది భాగ్యశాలీ రథము. ఇందులో తండ్రి ప్రవేశిస్తారు. ఎప్పుడైనా, ఎవరి కళ్యాణమునైనా చేసేందుకు, నేను పిల్లలలో కూడా ప్రవేశిస్తాను కానీ పిల్లలు అర్థం చేసుకోరు.

(సాకార బాబా, 14-04-2012, రివైజ్)

అడ్వాన్సు పార్టీలోని ఏ ఆత్మ ఎక్కడ జన్మ తీసుకున్నారనే విషయము అవ్యక్త బాప్‌దాదా వద్ద స్పష్టంగా ఉంది కానీ వారికి ఈ సాకార లోకముతో పాత్ర పూర్తయిపోయింది. అనగా వారు కర్మాతీతులుగా అయిపోయారు. అందువలన ఈ లోకంలోని ఏ ఆత్మలు కూడా వారిని ప్రభావితం చేయలేవు. అందువలన వారిని గురించి ఎవరు అడిగినా, ఏ విషయమైనా బాబా ఏమీ చెప్పజాలరు. విశ్వకళ్యాణ సేవార్థము ఏదైతే అవసరమో, అదే బాబా చెప్తారు, చేస్తారు. బ్రహ్మాబాబా మరియు శివబాబా ఈ సృష్టి యొక్క విధి-విధానము గురించి తెలిసినవారు. అందువలన వాటిని గమనంలో ఉంచుకొని, ఎవరు ఎక్కడ జన్మ తీసుకున్నారో ఆ విషయం గురించి కొంచెం కూడా చెప్పడం లేదు మరియు చెప్పరు.

" క్రీస్తుకు 3 వేల సంవత్సరాల క్రితము గీతా జ్ఞానమును వినిపించారని అంటారు. కానీ ఆ సమయంలో ఏ నేషనాలిటీ



(జాతీయత) ఉండేదో దానిని గురించి తెలియదు. దానిని అర్థం చేసుకోవాలి. పాత్రధారులుగా ఉండినా, డ్రామా రచయితను గురించి తెలియకపోతే వారిని ఏమనాలి? బ్రహ్మ ద్వారా స్థాపన జరిగిందని గాయనం కూడా ఉంది. దైవీ వంశంలో మొట్టమొదట శ్రీకృష్ణుడు జన్మిస్తాడు.

(సాకార బాబా, 23-04-2012, రివైజ్)

" పిల్లలైన మీరు ఎక్కువ కోరికలు ఉంచుకోరాదు. యజ్ఞం నుండి ఏమి లభిస్తే అదే తినాలి...., కర్మేంద్రియాలు వశంలో లేకపోతే ఉన్నత పదవిని పొందలేరు. ఇప్పుడు మీరు శివబాబా పరివారానికి చెందినవారు. శివబాబా కంటే ఉన్నతమైనవారు ఎవ్వరూ లేరు. శివబాబా రచయిత. వారు ఇప్పుడు కొత్త రచనను రచిస్తున్నారు అనగా పాతదానిని కొత్తగా చేస్తున్నారు. మొదటి నెంబరులోని వారే లాస్టు నంబరు వారిగా అవుతారు. శ్రీకృష్ణుడే పూర్తిగా 84 జన్మలు తీసుకున్నాడు. తర్వాత నంబరువారుగా అందరూ 84 జన్మలు తీసుకుంటారు. "

(అవ్యక్త బాప్‌దాదా, 20-03-2012, రివైజ్)

ఏ విధంగా బ్రహ్మాబాబా శ్రీమతమనే చేతిలో చేయి వేసి ఫరిస్తాగా అయిపోయారో అలా తండ్రిని అనుసరించాలి. కనుక ఏమి అనుసరించాలో గుర్తుంది కదా......... బ్రహ్మాబాబా ప్రతీ అడుగును అనుసరించాలి. అనుసరించడం అనగా బ్రహ్మాబాబా సమానంగా తయారవ్వడం. శివబాబా చెప్పడం మరియు బ్రహ్మాబాబా చేయడం రెండూ సమానంగా ఉండినాయి. కనుక పిల్లలు కూడా బ్రహ్మాబాబా సమానంగా చేయాలి. ఇదే సత్యమైన హృదయపూర్వకమైన ప్రేమ. "

## అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు స్టేజ్, అడ్వాన్సు జన్మ మరియు అవ్యక్త బాప్‌దాదా యొక్క పాత్ర

## అడ్వాన్సు స్టేజ్, అడ్వాన్సు పార్టీ, అడ్వాన్సు జన్మ మరియు శివబాబా యొక్క రావడం - వెళ్ళడం

**(సాకార బాబా, 16-12-2012, రివైజ్)**

వివేకం ఏమని చెప్తుందంటే, పరమాత్మ సాకారంలో అనగా అవ్యక్త రూపంతో సాకార తనువులోకి వచ్చి మురళిని నడిపించే మరియు కలిసే ఏ పాత్ర అయితే ఇప్పుడు నడుస్తోందో, అది సమాప్తం అయ్యాక కూడా కొంత సమయం వరకు సూక్ష్మవతనం నుండి సాక్షాత్కారాలు మొదలైనవి చేయించేందుకు, మిలనాన్ని అనుభవం చేయించే పాత్ర ఏదైతే అవ్యక్త బాప్‌దాదాకు లభించిందో అది తప్పకుండా నడుస్తుంది. దాని తర్వాతనే పాత కల్పం యొక్క అంతిమం మరియు క్రొత్త కల్పం యొక్క ఆది ఉంటుంది అనగా ఆత్మలు తమ ఇల్లయిన పరంధామానికి వెళ్తారు. అడ్వాన్సు జన్మ తీసుకునే ఆత్మలు కొత్త కల్పంలో వచ్చి జన్మ తీసుకుంటారు అనగా క్రొత్త కల్పం శుభారంభం అవుతుంది. ఎలాగైతే యజ్ఞ స్థాపన ఆదిలో బ్రహ్మాబాబా సాకారంలో ఉండినా అవ్యక్తవతనంలో అతని సంపూర్ణ స్వరూపము సాక్షాత్కారము అయ్యేదో అలాగే అంతిమ సమయంలో కూడా పాత్ర నడుస్తుంది. ఇంకా కొంత సమయం వరకు నడుస్తూ ఉంటుంది.

ఎలాగైతే ఆదిలో చాలా సమయం వరకు శివబాబా అవతరణను గురించి తెలియలేదో, అలా అంతిమంలో శివబాబా వెళ్ళినప్పుడు కూడా స్పష్టంగా తెలియదు. వెళ్ళిన తర్వాత సివిల్ వార్(గృహ యుద్ధాలు) మొదలైనవి ప్రారంభమైపోతాయి. సాక్షాత్కారాలు మొదలైనవి జరుగుతూ ఉంటాయి. శివబాబా వెళ్ళిన తర్వాత అడ్వాన్సు జన్మను తీసుకునే ఆత్మలు



కూడా పరంధామం వెళ్ళడం మొదలవుతుంది. అంతిమంలో అణుబాంబుల యుద్ధం మరియు ప్రాకృతిక ఆపదలు సంభవిస్తాయి. భూమి మీద గందరగోళం ఆత్మలు కూడా ప్రవేశిస్తాయని మీకు తెలుసు. ఆత్మలను పిలుస్తారు కానీ ఆత్మ అంటే ఏమిటో, ఎలా వస్తుందో, వెళ్తుందో,..... ఇవన్నీ డ్రామాలో ముందు నుండే నిశ్చితమై ఉన్నాయి. ఆత్మ బయటకు వచ్చి ఇక్కడకు వస్తుందని కాదు. బాబా చెప్తున్నారు - ఎవరికైనా మనోకామనలను పూర్తి చేసేందుకు ఈ సాక్షాత్కారాలను చేయిస్తాను. అది ముందు నుండే డ్రామాలో నిశ్చితమై ఉంది."

**(అవ్యక్త బాప్‌దాదా, 30-06-1974)**

"బ్రహ్మ పాత్ర స్థాపనా కార్యంలో అంతిమం వరకు నిశ్చితమై ఉంది. ఎప్పటి వరకు స్థాపనా కార్యము పూర్తి అవ్వదో, అంతవరకు నిమిత్తంగా తయారైన ఆత్మల పాత్ర సమాప్తమవ్వదు. వారు అంతవరకు వేరే పాత్రను అభినయించలేరు. క్రొత్త జగత్తును రచించి సంపన్నంగా చేసే పాత్ర డ్రామాలో జగత్పితకు నిశ్చితమై ఉంది. మనుష్య సృష్టిలో సర్వ వంశావళిని రచిస్తారని కేవలం బ్రహ్మకు మాత్రమే మహిమ ఉంది. అందువలన బ్రహ్మ గ్రేట్-గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అని మహిమ చేయబడ్డారు."

**(అవ్యక్త బాప్‌దాదా, 30-06-1974)**

బ్రాహ్మణ పిల్లలతో, జతలో నడుస్తాము, జతలో మరణిస్తాము మరియు జతలో జీవిస్తాము అనగా పాత్రను సమాప్తం చేస్తాము అని తండ్రి ప్రతిజ్ఞ చేశారు. బ్రహ్మాబాబా పిల్లలతో విశ్వ పరివర్తన చేసే కాంట్రాక్టును ఏదైతే తీసుకున్నారో, దానిని మధ్యలోనే వదిలేయగలరా? స్థాపనా కార్యంలో నిమిత్తంగా తయారైన పునాది మధ్యలోనే తొలగిపోగలదా? కర్మను చేసి చూపించేందుకు నిమిత్తంగా

అయిన ఆత్మ చివరివరకు తోడుగా, సహయోగిగా తప్పకుండా అవుతుంది."

(అవ్యక్త బాప్‌దాదా, 21-07-1973)

ఈల మ్రోగగానే మీరు సీటు మీద కూర్చోవాలి, అటువంటి గ్యారెంటీ ఉందా? ప్రయత్నం అనే శబ్దమును పలకడం అనగా ఏదో సందేహము ఉంది. కల్పక్రితము సీటు పై కూర్చోలేదా ఏమిటి ? ఏదో ఒక కుర్చీ తీసుకోవడం, అదేమీ గొప్ప విషయం కాదు. అది అయితే ప్రజలకు కూడా లభిస్తుంది. కానీ ఫస్ట్ సీటు కోసం సదా స్వయాన్ని ఎవర్‌రెడీగా తయారు చేసుకోవాలి. ఒకవేళ మీకు అటువంటి స్థితి ఉన్నట్లయితే, ఎవరికి నిమిత్తంగా అవుతారో, వారెంత వరకు చేరుకుంటారు? "

(అవ్యక్త బాప్‌దాదా, 21-07-1973)

ఎవరైతే ముందు నుండే తమ ఏర్పాట్లను చేసుకొని ఉంటారో, వారే ఈల ఎప్పుడు మోగుతుందా! అని ఎదురు చూస్తూ ఉంటారు. ముందు నుండే ఏర్పాట్లు చేసుకోవడం మహారథులు, మహావీరుల గుర్తు. కావున ఎవర్‌రెడీగా అవ్వడానికి ఇప్పటి నుండే తమను ఆ విధంగా చెక్ చేసుకోండి. నాలుగు ముఖ్య సబ్జక్టులను ఎదురుగా ఉంచుకొని తమ చెకింగ్ చేసుకోండి. ఎలాగైతే నాలుగు సబ్జక్టులు ఉన్నాయో, అలా నాలుగు సంబంధాలు కూడా ఉన్నాయి. (అవ్యక్త బాప్‌దాదా, 21-07-1973)

" ఇప్పుడు ఎటువంటి సమయం రానున్నదంటే, దానిలో ఒకవేళ అవ్యక్త స్థితి ద్వారా అవ్యక్త మిలనము అనుభవం అవ్వకపోతే, తండ్రి మిలనము ద్వారా ప్రాప్తులు మరియు సర్వ శక్తుల వరదానాల సుందరమైన అనుభవం ఏదైతే ఉందో, దాని నుండి వంచితులై పోతారు.



అంతిమస్థితి తయారీలను చేయించేందుకు తండ్రి కూడా సమయం ఇవ్వవలసి వస్తుంది, నేర్పించవలసి వస్తుంది."

(అవ్యక్త బాప్‌దాదా, 21-07-1973)

" ఏమి జరగబోతోంది ? అని ఇప్పుడే అంత అలజడిలోకి రాకండి. ఎప్పుడైతే జరగబోతుందో అప్పుడు అవ్యక్త స్థితిలో స్థితులై ఉండే వారికి స్వయమే శబ్దం వస్తుంది, టచింగ్ అవుతుంది, సూక్ష్మంగా సంకల్పం వస్తుంది, టెలిగ్రామ్ చేరుతుంది లేక ట్రంక్-కాల్ వస్తుంది. అర్థమయ్యిందా! ఎప్పుడైతే లైన్ క్లియర్‌గా ఉంటుందో, అప్పుడే వాటిని పట్టుకోగలుగుతారు. అవ్యక్త మిలనము చేసే అనుభవము ఉన్నప్పుడే గుర్తిస్తారు మరియు చేరుకుంటారు.

(అవ్యక్త బాప్‌దాదా, 13-04-2011)

సంస్కారాలను అణచి వేయరాదు, వాటిని సంస్కారం చేయాలి(కాల్చేయాలి) ఎందుకంటే సమయాన్ని మీరే సమీపంగా తీసుకురావాలి. మీ అడ్వాన్సు పార్టీలోని విశేష ఆత్మలు మరియు సూక్ష్మవతనవాసి అయిన తండ్రి ఎదురు చూస్తున్నారు...... కావున మీరు వారికి తారీఖు ఇస్తారా లేక వెయిట్-అండ్-సీ(ఎదురు చూడండి) అని చెప్తారా..... దీని కోసం ప్రతీ ఒక్కరూ తమ మిగిలి ఉన్న సంస్కారాలను సంస్కారం చేసినట్లయితే, సమయం సమీపంగా వచ్చేస్తుంది. మంచిది. తండ్రి తమ ప్రతిజ్ఞను నిలబెట్టుకున్నారు. మీరు కూడా మీ ప్రతిజ్ఞను నిలబెట్టుకోండి."

**ఓంశాంతి**

బాబా, నేనొక పరిశుద్ధమైన ఆత్మను, పవిత్రమైన ఆత్మను, మహాన్ ఆత్మను, సత్యయుగంలో దేవతా జన్మ తీసుకునే ఆత్మను............ ఇప్పుడు నేను నా అలౌకిక తండ్రి బ్రహ్మాబాబా ద్వారా బ్రాహ్మణ జన్మ తీసుకున్న శ్రేష్ఠమైన ఆత్మను.............. ఇప్పుడు నేను నా అనాది రూపమైన నిరాకార, నిర్వికార, నిరహంకార జ్యోతిర్బిందు రూపమై మీ వద్దకు పరంధామానికి ఒక్క క్షణములో వచ్చేస్తున్నాను............. మీ ముందుకు, అతి సమీపానికి వచ్చేశాను బాబా............ ఇప్పుడు నేను మిమ్ములనే చూస్తున్నాను........... మీరూ జ్యోతిర్బిందువే, నేనూ జ్యోతిర్బిందువునే........... నేను కనురెప్ప పాటు సమయాన్ని కూడా వృథా చేయకుండా తదేకంగా మిమ్ములనే చూస్తున్నాను........... దివ్యగుణాల, దివ్యశక్తుల సాగరమైన మీ నుండి కోటానుకోట్ల దివ్యగుణాల కిరణాలు, దివ్యశక్తుల కిరణాలు వెలువడి బిందు రూపములో మీ ముందు స్థితమై ఉన్న నాలోకి ప్రవహిస్తున్నాయి. నేను మీ సమానంగా అవుతున్నాను........... నేనిప్పుడు బాప్‌సమాన్ ఆత్మను............ నేను బాప్‌సమాన్ ఆత్మను..........

బాబా, నాకిప్పుడు సర్వాత్మల పట్ల శుభ భావనలు, శుభ కామనలు ఉన్నాయి.............. అందరమూ ఆత్మలమే......... ఎవరి పాత్ర వారు చేస్తున్నాము............. ఈ కళ్యాణకారి డ్రామాలో ఎవ్వరూ దోషులు కారు............. అందరూ మీ సంతానమే............. బాబా, ఇప్పుడు మీరు నన్ను జ్ఞానముతో సంపన్నము చేసి నాతో యోగము చేయించి నన్ను ఒక సంపన్న ఆత్మగా, బాప్‌సమాన్ ఆత్మగా చేస్తున్నారు........... చేశారు........ థ్యాంక్యూ బాబా.......... ధన్యవాదాలు బాబా.......... శుక్రియా బాబా...........

బాబా, మీరిచ్చిన ఈ జ్ఞానము ద్వారా నా స్థితి రోజురోజుకు అభివృద్ధి చెంది అడ్వాన్స్ స్థితిలోకి వస్తున్నాను........... ఇప్పుడు నేను అడ్వాన్స్



స్థితిలో ఉన్న శ్రేష్ఠమైన ఆత్మను........... బాబా, నేను కృష్ణుని జన్మను ఈ కళ్లతో చూస్తాను............ కృష్ణుడు జన్మ తీసుకున్నప్పుడు 75 శాతము పాత్రధారులంతా శరీరాలను వదిలి పరంధామానికి వెళ్లిపోతారు............ ఇక మిగిలిన కొంతమందిలో నేను ఉంటాను........... కృష్ణుని బాల్యాన్ని ఈ కనులతో చూసి నా సమయానికి నేను కూడా శరీరాన్ని వదిలి పరంధామానికి, మీ వద్దకు చేరుకుంటాను........... మీ ద్వారా రిఫ్రెష్ అయ్యి అతి తక్కువ సమయం పరంధామములో ఉండి వెంటనే సత్యయుగ సంగమ యుగంలో రాజులు మొదలైన ధనవంతుల ఇంటిలో జన్మ తీసుకుంటాను........... (20-04-17 సాకార మురళిలో 3 వ పేజీలో మొదటి పేరా చదవండి). కృష్ణుని ఫ్యామిలీలో గానీ, అతిసమీప సంబంధములో గానీ పెరిగి రాధా-కృష్ణుల స్వయంవరాన్ని, పట్టాభిషేక మహోత్సవాన్ని కళ్లారా చూస్తాను బాబా............ అందుకు కావలసిన శక్తులు, గుణాలు, కళలు అన్నింటిని ఇప్పుడు నాలో నింపుకుంటున్నాను............

పట్టాభిషేకము జరిగే రోజు సత్యయుగము ప్రారంభమయ్యే మొదటి రోజు(01-01-0001)........... లక్షల మందికి పండుగ రోజు.......... నాకు చాలా ప్రత్యేకమైన రోజు........... చాలా సంతోషంగా ఉంది........... నా అత్యంత సన్నిహితుడు కృష్ణుని స్వయంవరము రాధతో వైభవంగా జరుగుతుంది........... వారి పేర్లు లక్ష్మీనారాయణులుగా మారి మహారాజు-మహారాణులుగా సింహాసనాధీశులుగా అయ్యే రోజు........... నాకు లభించిన సీటు స్టేజికి చాలా సమీపంగా ఉంది.......... ఆ సీటును చేరుకునే ముందు ఒకసారి చుట్టూ చూశాను........... అద్భుతమైన హాలు, 9 లక్షల మంది హాయిగా కూర్చునే హాలు............. అనేక బాల్కనీలు కలిగి ఎక్కడ కూర్చున్నా పట్టాభిషేకము స్పష్టంగా కనిపించేటట్లు ఏర్పాట్లు........... ఆ హాలుకు అనేక ద్వారాలు............ వివిధ స్థాయిల వారు ప్రవేశించేందుకు

వివిధ ప్రవేశ ద్వారాలు........... వచ్చిన వారిని ఆహ్వానించేందుకు ఆయా ద్వారాల వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లు.............. ద్వారాలు రకరకాల పుష్పాలతో, రత్నాలతో, ముత్యాలతో అలంకరింపబడి ఉన్నాయి............ రకరకాల సంగీత వాయిద్యాలతో ఆహ్వానించే కళాకారులు............. ఓహో! ఎంత గొప్పగా ఉన్నాయి ఈ ఏర్పాట్లు............. అద్భుతమైన కని విని ఎరుగని ఆహ్వానాన్ని ఆస్వాదిస్తూ లోపలకు వచ్చాను............ హాలంతా హాయినిచ్చే వాతావరణంతో నిండి ఉంది................ ఆ వాతావరణమంతా సుగంధంతో నిండి మనసును ఆహ్లాదపరుస్తూ ఉంది.............. కనుల పండుగగా అలంకరించిన స్టేజి, వీనుల విందుగా వినిపించే సుతిమెత్తని సంగీతం................. ఓహో అద్భుతాతి అద్భుతం.............. అత్యంత అద్భుతం...........

అందరి కళ్లు రాధా-కృష్ణులు, వారి పెంపుడు తల్లిదండ్రులు ప్రవేశించే ప్రత్యేక ద్వారాల వైపు చూస్తూ వారి రాక కొరకు ఎదురు చూస్తున్నాయి............. అందరి హృదయాలలో ఆహ్లాదమే, ఆహ్లాదము............ కృష్ణుడు వారి పెంపుడు తల్లిదండ్రులతో, రాధ వారి పెంపుడు తల్లిదండ్రులతో వారి కొరకు ప్రత్యేకంగా అలంకరించిన ప్రవేశ ద్వారాల నుండి ప్రవేశిస్తున్నారు............. ఇక నేను వారిని చూచుటలో నిమగ్నమైపోయాను............. దివ్య మంగళకారులు, నఖశిఖ పర్యంతము దివ్య ఆభూషణాలతో అలంకరింపబడి ఉన్నారు............. నా మనసులో వారి రూపాలు హత్తుకుపోతున్నాయి............... పురోహితులు వారిని అందరికీ అర్థమయ్యే దివ్య మంత్రాలతో, దివ్య భావాలతో ఆహ్వానించి స్టేజి పైకి తీసుకొచ్చారు............. ముఖ్యమైన బంధువర్గము వచ్చి వారి వారి స్థానాలలో ఆసీనులయ్యారు............. నాకు కూడా అందులో స్థానము లభించింది............ స్వయంవరోత్సవము మొదలయ్యింది............. నా మనసు, బుద్ధి, కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు అన్నీ సంతోషంతో పులకించి పోతున్నాయి........... పూలహారాలు, నవరత్న హారాలు............



మార్చుకున్నారు............ స్వయంవరము ముగిసింది..........

రాధా-కృష్ణుల పెంపుడు తల్లిదండ్రులు వారిని సింహాసనాల వద్దకు తీసుకొచ్చారు................ వారిని సింహాసనాల పై ఆసీనులు గావించారు........... స్వచ్ఛమైన బంగారుతో చేయబడిన రత్నజడిత కిరీటాలతో వారి శిరస్సులను అలంకరిస్తున్నారు........... నేను వారికి అతిసమీపంగా ఉన్న సీటులో ఆసీనుడనై రాధా-కృష్ణులను, వారు ధరించిన ఆభరణాలను, వస్త్రాలను తదేకంగా చూస్తున్నాను............ కృష్ణుని దృష్టి ఒక్క క్షణం నా పై పడింది............ అపారమైన సంతోషంతో మత్తెక్కిపోయాను.............. వారు ధరించిన ఆభరణాలు నవరత్నాలతో చేయబడ్డాయి................ ఒక్కొక్క రత్నము ఒక్కొక్క రంగుతో దివ్యంగా ప్రకాశిస్తూ ఉంది.............. ఒక్కొక్క రత్నము నుండి ఒక్కొక్క దివ్యమైన న్యాచురల్ సుగంధము వెలువడి సభ అంతా వ్యాపిస్తూ ఉంది............ అంతేకాక ఒక్కొక్క రత్నం నుండి వెలువడే ఒక్కొక్క రకమైన సంగీతం సభలో ఉన్న 9 లక్షల మందిని ఆనందపరుస్తూ, వారి వీనులకు విందు కలిగిస్తూ ఉంది............. నేను నా కనులప్పగించి తదేకంగా చూస్తున్నాను............... తదేకంగా చూస్తున్నాను................ రాధ ఓరగా కృష్ణుని చూస్తూ ఉంది, కృష్ణుడు రాధను చూస్తున్నాడు................. ఇప్పుడు వారు విశ్వ మహారాజు-మహారాణి అయిన లక్ష్మినారాయణులు. ప్రజలను కన్నబిడ్డల వలె పరిపాలించే చక్రవర్తులు................ లక్ష్మి నారాయణులు ఇరువురు సమాన హోదా కలిగి పరిపాలిస్తారు............ వారి రాజ్యములో ఎవ్వరికీ ఎలాంటి కొరత లేదు........... ప్రకృతి సతోప్రధానమై అందరికీ హాయి కలిగించి, అందరి అవసరాలను తీరుస్తున్నది............. ఇప్పుడు సంగమ యుగములో బాబా వర్ణించిన సత్యయుగమంతా ఎమర్జ్ అయ్యి ఆ దృశ్యాలన్నీ కూడా కనిపిస్తున్నాయి............ 16 కళా సంపూర్ణము, సర్వగుణ సంపన్నము, సంపూర్ణ నిర్వికారి, మర్యాదా పురుషోత్తమ్,

అహింసో పరమో ధర్మ............. ఇచ్ఛా మాత్రం అవిద్య............ సతోప్రధానమైన నిరోగి శరీరము, బంగారు-వజ్రాల భవనాలు, సతోప్రధానమై ఆహ్లాదము కలిగించే వాతావరణము.................. పాలూ నెయ్యి నదుల వలె పరిమితి లేకుండా ప్రవహించే సంపన్నమైన ప్రపంచం............. పక్షుల కిలకిలారావాలతో, సుప్రభాత ప్రభాత రాగాలతో, చెట్ల ఆకుల సంగీత ధ్వనులతో అలరించే ఆనంద ప్రపంచము.............. ఆవు, పులి కలిసి-మెలిసి ఎలాంటి ఘర్షణ లేకుండా అన్యోన్యంగా జీవించే అన్యోన్య ప్రపంచం................. పుష్పక విమానాలలో విహారం............... తరగని సంపదలు.............. ట్యాక్సులు లేని ప్రపంచం................ ఇది నా హద్దు, ఇది నీ హద్దు అనే హద్దులు లేని బేహద్దు ప్రపంచం............ సుందరమైన, విశాలమైన ఫల, పుష్పాల తోటలు, ఉద్యానవనాలు........... అందమైన జలపాతాలు........... సుఖ-శాంతులతో సంపన్నంగా ఉండే 8 పునర్జన్మలు............150 సంవత్సరాల సంపూర్ణ ఆయువు............

పట్టాభిషేక మహోత్సవము(కారోనేషన్) పూర్తి అయ్యింది.............. అందరూ వారి వారి డైనింగ్ హోళ్లలో ప్రవేశించారు........... అతిసులభంగా జీర్ణమయ్యే 108 రకాల పిండి వంటలతో మృష్టాన్న భోజనం............ ఎవరికి ఏమి కావాలో, ఎంత కావాలో అంత.............. రకరకాల మధురమైన న్యాచురల్ ఫలాల పానీయాలు............. అడిగి అడిగి చిరునవ్వుతో వడ్డించే దాస-దాసీలు............ అందరూ విందు భోజనాన్ని ఆరగించి ఎవరెవరి స్థానాలకు వారు చేరుకున్నారు.............

--- ఓంశాంతి.